# దళిత సాధికారత

DBRC News Letter

DALIT BAHUJAN RESOURCE CENTRE

April - September - 2024 | For private circulation only | Volume - 8 • Issue - 16




దళిత బహుజన రిసోర్స్ సెంటర్ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న
మాజీ మంత్రివర్యులు, వేమూరు శాసనసభ్యులు శ్రీ నక్కా ఆనందబాబు




దళిత బహుజన రిసోర్స్ సెంటర్ నూతన భవన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్నదళిత బహుజన ఫ్రంట్
వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కొరివి వినయకుమార్, బొలిమెర ఆనంద కుమార్

ఏ కారణం లేకుండా నిన్ను ఇతరులు విమర్శిస్తున్నారంటే ..నీవు చేస్తున్న పనిలో విజయం సాధించబోతున్నావన్నమాటే. అకారణంగా ఎదురయ్యే విమర్శ విజయానికి నాంది. - డా॥ బి. ఆర్. అంబేద్కర్




## డిబిఆర్‌సి కేంద్ర కార్యాలయం

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్** (డిబిఆర్‌సి) ప్రస్థానంలో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. డిబిఆర్‌సి డైరక్టర్ అల్లడి దేవకుమార్ ఆధ్వర్యంలో గుంటూరు నగరంలో నూతన కార్యాలయం నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభమైంది. నూతన భవన నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన డిబిఆర్‌సి ప్రతినిధులు, రాష్ట్ర వ్యాప్తంగా దళిత, ఆదివాసీ, మహిళల సాధికారత కోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

### దళిత ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీక:

ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఢిల్లీ నుంచి ముఖ్య అతిథిగా హాజరైన చేంజ్ అలయన్స్ మాజీ సిఇఒ బొలిమెర ఆనందకుమార్ మాట్లాడుతూ దళిత ఆదివాసీల సాధికారత కోసం దేశవ్యాప్తంగా పనిచేస్తున్న అనేక స్వచ్ఛంద సంస్థల కంటే దళిత బహుజన రిసోర్స్ సెంటర్ భిన్నమైన పనితీరు కనబరుస్తుందని కొనియాడారు. కొత్తగా ప్రారంభమైన నూతన కార్యాలయం దళిత ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. దళిత ఆదివాసీలు సామాజికంగా ఆర్థికాభివృద్ధికి నిరంతరం పోరాడుతున్న క్రమంలో సొంతంగా ఒక కార్యాలయం ఉండడం ఎంతోఅవసరమని అన్నారు. డిబిఆర్‌సి తన ప్రయాణంలో మరెన్నో విజయాలు సాధించి ఎస్సీ, ఎస్టీలు అన్ని రంగాల్లో పరిపూర్ణ సాధికారత సాధించేలా పనిచేయాలని కోరారు.

### దళిత ఆదివాసీ సాధికారతకు దిక్సూచి:

ఉద్యమ సంస్థగా దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) కున్న పరిమితులను దాటి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్‌సి) సామాజిక, ఆర్థిక వృద్ధినీ, సాంస్కృతిక చైతన్యాన్ని ప్రోది చేయడంలో విజయం సాధించిందని డిబిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి వినయకుమార్ తెలిపారు. దళిత ఆదివాసీ సమాజం సాధికారత సాధించేందుకు ప్రభుత్వంతో కలిసి పనిచేయాల్సిన అనివార్యతకు డిబిఆర్‌సి ఆలంబనగా నిలుస్తుందన్నారు. అల్లడి దేవకుమార్ సారధ్యంలో డిబిఆర్‌సి సొంత భవనం నిర్మించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అలర్ట్ సంస్థ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు వై. జయరాజు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ స్వార్థం లేకుండా పనిచేసినప్పుడే సాధ్యమవుతుందన్నారు. రిసోర్స్ సెంటర్లు ఎస్సీ, ఎస్టీల సాధికారతా కేంద్రాలుగా పనిచేయాలన్నారు. ఈ దిశలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ చేస్తున్న కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా ఉంటున్నాయని కొనియాడారు. దళిత స్త్రీశక్తి వ్యవస్థాపకురాలు, గడ్డం ఝాన్సీ మాట్లాడుతూ దళిత ఆదివాసీలు సాగిస్తున్న సామాజిక పరివర్తనా పోరాట ప్రయాణంలో సొంత కార్యాలయం ఒక అండగా, ఆలంబనగా నిలుస్తుందన్నారు. డిబిఆర్‌సి సొంత కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుని ఆ మార్గంలో పనిచేస్తున్న వారికి స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. ఆధిపత్య కులాలు తమ అభివృద్ధి కోసం సాగించే పనులకు కార్యాలయాలను కేంద్రాలుగా చేసుకునే విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు.

### నిరంతర పోరాటం.. అలుపెరుగని ప్రయాణం:

దళిత, ఆదివాసీ మహిళా, సాధికారత కోసం సాగిస్తున్న ప్రయాణంలో నూతన కార్యాలయం ఏర్పాటు ఒక చారిత్రక మజిలీగా నిలిచిపోతుందని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్‌సి) డైరక్టర్ అల్లడి దేవకుమార్ అన్నారు. గుంటూరులో డిబిఆర్‌సి నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడాతూ, దళిత ఆదివాసీ, మహిళల సాధికారత కోసం డిబిఆర్‌సి నిరంతరం పనిచేస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీల కొరకు రూపొందించే పాలసీలను క్షుణ్ణంగా పరిశోధన చేసి అవి సక్రమంగా అమలయ్యేలా ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నాం. అవసరమైన చోట స్వచ్ఛంధంగా పరిశోధన చేసి క్షేత్రస్థాయి వాస్తవాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొనిపోయి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. బి. శారదాదేవి, డా. ముత్యం, ఎమ్. దేవపాల్, డా. చిక్కాల నాగరాజు, డిబిఆర్‌సి ప్రెసిడెంట్ చిత్తరంజన్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ శామ్యూల్ అనిల్‌కుమార్, ఫైనాన్స్ మేనేజర్ నాగలక్ష్మి, డిబిఎఫ్ తెలంగాణా ప్రతినిధి శంకర్, బడ్జెట్‌వాచ్ కోఆర్డినేటర్ డా. రమణమూర్తి, రీసెర్చ్ కోఆర్డినేటర్ డా. ఉమామహేశ్వరరావు, ట్రైనింగ్ కోఆర్డినేటర్ ఎమ్. హేమలత, డిబిఆర్‌సి రీజనల్ కోఆర్డినేటర్లు, ఏరియా, కమ్యూనిటీ మొబిలైజర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. డిబిఆర్‌సి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల విజ్ఞాన కేంద్రాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

**ఫస్ట్ ఫ్లోర్:** ఈ అంతస్తులో డి-స్వేర్ కన్వెన్షన్ హాల్ ఫంక్షన్లు మరియు వివిధ కార్యక్రమాల కొరకు రూపొందించినది. ఈ హాలులో 150 మంది పాల్గొనే అవకాశం ఉంది.

**సెకండ్ ఫ్లోర్:** ఈ అంతస్తులో మినీ కాన్ఫరెన్స్ హాల్, గ్రంథాలయం, భోజనశాల కలవు.

**థర్డ్ ఫ్లోర్:** ఈ అంతస్తులో సెక్రటేరియట్, పరిశోధన మరియు అభివృద్ధి శాఖ, కెరీర్ కౌన్సిలింగ్ మరియు గైడెన్స్ సదుపాయాలు కలవు.

**ఫోర్త్ ఫ్లోర్:** ఈ అంతస్తులో కార్యక్రమ ఆహ్వానితులకు, స్కిల్ ట్రైనింగ్ మరియు ఇతర కార్యక్రమాలకు వచ్చిన వారికి ఆతిథ్య సదుపాయాలు కలవు.

**ఫిఫ్త్ ఫ్లోర్:** ఈ అంతస్తులో నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవచ్చు.


Convention Hall


Library


DBRC Secretariat


Boardroom

# ఆశయం...అధ్యయనం..అమలు

## డిబిఆర్‌సి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం

● **లక్ష్యం:** దళిత బహుజన రిసోర్స్ సెంటర్‌లో మానవ వనరుల అభివృద్ధి కేంద్రం సమాజంలో అట్టడుగున జీవిస్తున్న వారి సాంఘిక, ఆర్థికాభివృద్ధికి ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది. జీవనోపాధుల కోసం వివిధ వృత్తుల్లో శిక్షణ ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాల్ని మెరుగు పర్చటంతో పాటు వారిలో అభివృద్ధి కాంక్షను పెంపొందించడం, సమాజంలో ఆత్మగౌరవంతో జీవించేందుకు అనువైన వాతావరణాన్ని ఏర్పరుస్తుంది.

● **ఉద్దేశ్యం:** సమాజంలో ప్రజలందరి సర్వతోముఖాభివృద్ధిని కాంక్షిస్తూనే సామాజిక అంతరాలను పారద్రోలే సంపూర్ణ అభివృద్ధికి పాటుపడుతుంది. మానవ వనరుల అభివృద్ధి కేంద్రం క్రింది ప్రాధాన్యత అంశాలపై దృష్టి పెడుతుంది.

● **అధ్యయనం:** సమగ్ర పరిశీలనల ద్వారా సాక్ష్యాధారాలతో కూడిన విధి విధానాల రూపకల్పన కోసం పని చేస్తుంది. సామాజిక నాయకుల శిక్షణ తరగతుల నిర్వహణ, సామాజిక నాయకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమం, విధి విధానాలు, చట్టాల గురించి తగినంత సమాచారాన్ని అందిస్తుంది.

● **స్థానిక సంస్థల బలోపేతం:** స్థానిక సంస్థలను బలోపేతం చేయడానికి దృఢమైన, బలోపేతమైన వేదికను నిర్మిస్తుంది. సుస్థిరమైన సామాజిక అభివృద్ధి పునాదులు నిర్మించేందుకు పనిచేస్తుంది.

● **మార్పే లక్ష్యంగా విజ్ఞాన కేంద్రం:** విజ్ఞాన భాండాగారంగా గ్రంథాలయాన్ని నడుపుతూ సామాజిక అభ్యున్నతికి అవసరమైన సేవలు అందించడంతోపాటు, ప్రతి ఒక్కరికి అవసరమైన సమగ్ర సమాచారాన్ని సమకూర్చి అత్యంత చైతన్యంతో కూడిన సామూహిక చర్యలకు అండగా నిలుస్తుంది.

● **నైపుణ్య శిక్షణ:** నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్యకు విశేషమైన ప్రాధాన్యతనిస్తూ యువజనాభివృద్ధికి తోడ్పడటం వారిలోని శక్తి సామర్థ్యాలను ప్రోత్సహించి బలోపేతం చేయడం, మేధో, శ్రమశక్తి అనుసంధానించడం..తద్వారా కలిగే సామాజిక ప్రయోజనాలకు ఉత్ప్రేరకంగా నిలిచే నైపుణ్య శిక్షణ ఇస్తుంది.

● **సామాజిక ఆర్థిక అభివృద్ధి సాధన వేదిక:** సమకాలీన సామాజిక ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన వివిధ సమస్యలపై చర్చావేదికను ఏర్పాటుచేయడం..సమస్యల పరిష్కారానికి నూతన ఆవిష్కరణలు చేయడం.

● **భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ మరియు ప్రచార వేదిక:** సమాజం లోని ప్రతి ఒక్కరి హక్కుల సంరక్షణ, ప్రచారం కొరకు పనిచేస్తుంది. భారత రాజ్యాంగ సూత్రాలకు అనుగుణంగా సమన్యాయం, సమ సమాజ సాధన కోసం కృషి చేస్తుంది.

● **డా॥ బి.ఆర్. అంబేద్కర్ భావజాలం:** సామాజిక న్యాయం-సమన్యాయం-సాధికారత వైపు నడిపించడం కోసం ప్రతి కార్యాలయంలోనూ, ప్రతి ప్రయత్నంలోనూ అంబేద్కర్ భావజాలం నిర్దేశించిన సూత్రాలను అమలు చేయడం, అనుకరించడం. ■




# దళిత గిరిజనుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం కృషి చేయాలి

◆ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ను పకడ్బందీగా అమలు చేయాలి ◆ జనాభా ప్రాతిపదికగా నిధులు కేటాయించాలి ◆ నిధులను దారి మళ్ళించకుండా ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి, సంక్షేమానికి వినియోగించాలి ◆ దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ కృషి తోనే మరో పదేళ్ళు చట్టం కొనసాగింపు ◆ సబ్ ప్లాన్ చట్టాన్ని శాశ్వత ప్రాతిపదికపై అమలు చేయాలి.

*దళిత గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర సదస్సులో...* **అల్లడి దేవకుమార్**

**ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను జనాభా ప్రాతిపదికన కేటాయించాలని దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ కోరారు. జనాభా ప్రతిపదికన నిధులను కేటాయించినప్పుడే దళిత గిరిజనులకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందుతాయన్నారు. ఈ ఏడాది జులై 12న గుంటూరు లోని డి-కన్వెన్షన్ సెంటర్‌లో సబ్ ప్లాన్ నిధులపై నిర్వహించిన రాష్ట్ర సదస్సులో ఆయన మాట్లాడారు. దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ డా॥ రమణమూర్తి సదస్సుకు అధ్యక్షత వహించారు.**

నూతనంగా ఎన్నికైన ప్రభుత్వం త్వరలో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న నైపథ్యంలో ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ బడ్జెట్‌లో తీసుకురావల్సిన మార్పులు, చేర్పులు గురించి నిర్దిష్టమైన ప్రతిపాదనలు తయారుచేసేందుకు సదస్సులను ఏర్పాటు చేసినట్టు దేవకుమార్ వెల్లడించారు. పౌర సమాజ ప్రతినిధులు, కుల సంఘాల, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్న సదస్సులో ఆయన మాట్లాడుతూ 2014 లో కేవలం పదేళ్ల పరిమిత కాల వ్యవధితో ఏర్పాటుచేసిన చట్టాన్ని మరో పదేళ్ళు కొనసాగించడంలో దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ కీలక పాత్ర పోషించిందన్నారు. దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కమిటీతో పాటు వివిధ జిల్లా కమిటీలు వివిధ జిల్లా, రాష్ట్ర స్థాయిలోని అధికారులను కలిసి ఈ చట్టాన్ని రద్దు చేయవద్దని కోరుతూ వినతిపత్రాలు అందించాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం మరో 10 సంవత్సరాలు ఈ చట్టాన్ని కొనసాగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసిందని దేవకుమార్ గుర్తుచేశారు. 2013లో చట్టం అమల్లోకి వచ్చాక గడిచిన పదేళ్ల కాలంలో ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను నిబంధనల ప్రకారం ఖర్చు చేయలేదని, అధికభాగం నిధులను ఇతర పథకాల కోసం దారిమళ్లించడం వల్ల దళిత గిరిజనులకు న్యాయం చేకూరలేదన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఎస్సీ సబ్‌ప్లాన్‌లో 20 వేల కోట్లు, ఎస్టీ సబ్‌ప్లాన్‌లో 7 వేల కోట్లు కేటాయించినప్పటికీ వాటిని సక్రమంగా ఎస్సీ, ఎస్టీల సాధికారత కోసం ప్రభుత్వం ఖర్చు చేయలేదు. 2024 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అప్పటి ప్రతిపక్షంగా ఉన్న టిడిపి నేతలు తాము అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో అధికారం దక్కించుకున్న నాయకులు రాష్ట్రంలో ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి భరోసా కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతి సంవత్సరం కేటాయించే ఉప ప్రణాళిక లోని నిధులను వారి జనాభా ప్రాతిపదికన కేటాయించి వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పి. చిట్టిబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయిస్తున్నప్పటికీ ఆ నిధులను కొంతవరకు మాత్రమే ఖర్చు చేస్తున్నారన్నారు. మిగిలిపోయిన నిధులను తరువాత సంవత్సరానికి బదిలీ చేయడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక చట్టం-2018ను అనుసరించి ఏదైనా ఆర్థిక సంవత్సరంలో ఖర్చు చేయకుండా మిగిలిపోయిన నిధులను మరుసటి ఏడాది బడ్జెట్‌లో కలపాల్సి ఉంటుందన్నారు.



దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి. - డా॥ బి. ఆర్. అంబేద్కర్



**మురికిపూడి దేవపాల్**
రాష్ట్ర అధ్యక్షులు, మేడ్



**మేతర అజయ్‌బాబు**
అంబేద్కర్
యువజనసంఘం



**పి. చిట్టిబాబు**
రాష్ట్ర అధ్యక్షులు,
డి.బి.ఎస్.యు.



**జాన్‌పాల్**
రాష్ట్ర అధ్యక్షులు,
మాలమహానాడు

అంతేకాకుండా ఈ చట్టాన్ని నిర్ణీత కాల వ్యవధికి పరిమితం చేయకుండా శాశ్వత చట్టంగా ప్రభుత్వం మార్చాలని కోరారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అట్రాసిటీలను నివారించడానికి ప్రత్యేక అధికారాలు ఉన్న సుప్రీంకోర్టు లేదా హైకోర్టు న్యాయమూర్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక కమీషన్‌ను నియమించాలన్నారు. నమోదయిన కేసులను త్వరితగతిన విచారించి దోషులను కఠినంగా శిక్షించేలా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.

**మేడ్ రాష్ట్ర అధ్యక్షుడు మురికిపూడి దేవపాల్ మాట్లాడుతూ** ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను నామమాత్రంగా వ్యయం చేస్తున్న ప్రభుత్వం దళిత గిరిజనుల అభివృద్ధిపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయన్నారు. ఉప ప్రణాళికపై దళిత ఆదివాసీలకు ప్రభుత్వమే గ్రామీణస్థాయి నుంచి అవగాహన కలిగించాలన్నారు. ప్రతి ఒక్కరికీ ఎస్సీ, ఎస్టీల ప్రత్యేక పథకాల గురించి తెలియజేయాలని అన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ ఎమ్. హేమలత మాట్లాడుతూ నేటికీ సమాజంలో మహిళలు, బాలికలపై చిన్నచూపు, నిర్లక్ష్యం, వివక్ష కొనసాగుతుందన్నారు. దళిత, ఆదివాసీ మహిళల సాధికారత కొరకు ప్రభుత్వం ప్రత్యేక శిక్షణా తరగతులు ఏర్పాటుచేసి పారిశ్రామికవేత్తల ుగా ఎదిగేందుకు తోడ్పాటు అందించాలని, అవసరమైన బడ్జెట్ కేటాయింపులు చేయాలని కోరారు.

## కేటాయింపులు మేరకు ఖర్చు చేయాలి

**దళిత, గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ డా॥ రమణమూర్తి మాట్లాడుతూ** సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖలు అత్యంత కీలకమైనవన్న సంగతిని ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళిత, గిరిజనుల అభివృద్ధి కోసం బడ్జెట్ కేటాయింపులు చేస్తున్నా ఆచరణలో వాటి వినియోగం అంతంతమాత్రంగా ఉందన్నారు. దళిత గిరిజనుల పేదరికం, అంటరానితనం, నిరక్ష్యరాస్యత వైదొలగాలంటే సబ్‌ప్లాన్ నిధులను నూటికి నూరుశాతం వారి అభివృద్ధి, సంక్షేమానికి మాత్రమే ఖర్చు చేయాలన్నారు. ఈ సదస్సులో పల్నాడు నుండి అడపా మోహన్, ఏలూరు వైజ్ ఫౌండేషన్ అధ్యక్షులు లక్ష్మి, యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ ప్రతినిధి మామిడి శ్రీనివాసులు, గుంటూరు డివిఎమ్‌సి ప్రతినిధులు చంద్రానాయక్, ప్రశాంతి, బాపట్ల డివిఎమ్‌సి మెంబర్ ప్రసాద్, మానవతా స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి అజయ్‌బాబు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు జాన్‌పాల్, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల నుండి సుమారు 150 మంది పాల్గొన్నారు.

## సమావేశంలో చేసిన ప్రతిపాదనలు

**తల్లికి వందనం:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న తల్లికి వందనం పథకంలో ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటూ ఉంటే అంతమంకి ఒక్కొక్కరికీ రూ. 15,000/-లు చొప్పున వారి తల్లుల బ్యాంకు ఖాతాలో జమ చేయాలి. ఈ మేరకు బడ్జెట్ కేటాయింపులు చేయాలి.

**డైట్, కాస్మోటిక్ ఛార్జీలు:** అన్ని ప్రభుత్వ హాస్టల్స్‌లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలకు పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలి. అందుకు తగిన నిధులు కేటాయించాలి.

**గురుకులాల్లో ప్రవేశం:** ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు 195 ఉంటే ప్రతి సంవత్సరం 5వ తరగతిలో చేరేందుకు రూ. 12,400 మందికి మాత్రమే అవకాశం ఉంది. సుమారు 60 వేల పైగా దరఖాస్తు చేసుకుంటుంటే వారిలో సుమారు 47600 మంది బాలబాలికలు ఒక్కో విద్యా సంవత్సరంలో (2024-25) అడ్మిషన్ పొందలేకపోతున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో గురుకులాల్లో విద్యను అభ్యసించేందుకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క విద్యార్థికీ అడ్మిషన్ ఇచ్చేందుకు ప్రత్యేక సీట్లు, సెక్షన్లను పెంచి చదువుకునే అవకాశాలను కల్పించేందుకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయించాలి.

**పరిమితంగా సీట్లు...అపరిమితంగా దరఖాస్తులు:** సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల్లో ఇంటర్మీడియట్ చదువుకు దళిత గిరిజన విద్యార్థులు దూరమవుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురుకులాల్లో సుమారు 12 వేల సీట్లు ఉంటే 39 వేల మంది దరఖాస్తు చేసుకుంటున్నారు. అంటే సుమారు 27 వేల మందికి గురుకులాల్లో చేరేందుకు అవకాశం ఉండడం లేదు. దీంతో ప్రయివేటు కాలేజీల్లో చేరే ఆర్థిక స్థోమత లేక అనేక మంది విద్యార్థినులు డ్రాపౌట్స్ గా మిగిలిపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి కొత్తగా 20 గురుకుల పాఠశాలలను ప్రారంభించాలని, ఆ మేరకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయించాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్‌సి) కోరుతోంది.

రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలు ప్రతి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం ఒక బాలుర, ఒక బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను నిర్మించాలి. ఆ మేరకు నిధులు కేటాయించాలి.

**పి.జి. విద్యార్థులకు స్కాలర్‌షిప్:** ప్రభుత్వం, ప్రైవేటు విద్యా సంస్థల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుతున్న ప్రతి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందించాలి. ఆ మేరకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయించాలి. జి.వో.నం. 77న రద్దు చేయాలి.

**అంబేడ్కర్ విదేశీ విద్యా పథకం:** అంబేడ్కర్ విదేశీ విద్యా పథకం ద్వారా (గతంలో జగనన్న విదేశీ విద్యా దీవెన) గడిచిన అయిదేళ్ళుగా కేవలం ఒక్క ఎస్టీ విద్యార్థి, సుమారు 40 మంది ఎస్సీ విద్యార్థులు మాత్రమే లబ్ధి పొందారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ పథకానికి ఉన్న నిబంధనలను మార్చి సంవత్సరానికి కనీసం 500 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు విదేశాల్లో చదువుకునే అవకాశాన్ని కల్పించాలి. అందుకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయించాలి.

**బెస్ట్ అవెలబుల్ స్కీం:** బెస్ట్ అవేలబుల్ స్కీం (బిఎఎస్)ను ఈ విద్యా సంవత్సరం నుంచే పున: ప్రారంభించాలి. అందుకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయించాలి.

**పిహెచ్‌డి విద్యార్థులకు స్కాలర్‌షిప్:** రాష్ట్ర విశ్వ విద్యాలయాల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ రీసెర్చ్ స్కాలర్స్‌కు ఉపకార వేతన పథకాన్ని ప్రవేశపెట్టాలి. కనీసం నెలకు రూ. 30 వేలను అంబేడ్కర్ రీసెర్చ్ ఫెలోషిప్ పేరుతో ఇవ్వాలి. ఆ మేరకు బడ్జెట్ కేటాయించాలి.

**అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రాల ఏర్పాటు:** ప్రతి ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రాలను ఏర్పాటుచేసి, అక్కడ డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేయాలి. కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణానికి బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలి.

**అంబేడ్కర్ స్టడీ సర్కిల్స్ ఏర్పాటు:** రాష్ట్రంలో నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ యువతీ, యువకులకు పోటీ పరిక్షలకు అవసరమైన ఉచిత శిక్షణను అందించేందుకు ప్రతి జిల్లాలో అంబేడ్కర్ స్టడీ సర్కిల్స్‌ను ఏర్పాటు చేయాలి. అందుకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయించాలి.

**కౌలు రైతులు:** అన్నదాత సుఖీభవ ద్వారా ప్రతి ఎస్సీ, ఎస్టీ కౌలు రైతుకు సెల్ఫ్ డిక్లరేషన్ ద్వారా కౌలు కార్డుతోపాటు ప్రభుత్వం అందించే 20 వేల పంట ఆర్థిక సహాయం, సబ్సిడీ ఎరువులు, విత్తనాలు ఇవ్వాలి. వీరందరికీ బ్యాంకుల నుండి పంట రుణాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. అందుకు అవసరమైన బడ్జెట్‌నును కేటాయించాలి.

**భూమి కొనుగోలు పథకం:** ఎస్సీ, ఎస్టీలకు భూమి కొనుగోలు పథకానికి 500 కోట్లు సంవత్సరానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి. భూమి లేని ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు భూమిని ప్రభుత్వమే కొనుగోలు చేసి ఇవ్వాలి.

**ఉచిత విద్యుత్:** అర్హులైన ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి ఉచిత విద్యుత్ కోసం (200 యూనిట్లు) గత బడ్జెట్‌లో 300 కోట్లును కేటాయించారు. పేదరికం, ఇళ్ళు లేని కారణంగా ఒక్కో ఇంట్లో 2 లేదా మూడు కుటుంబాలు నివాసం ఉంటున్నారు. కాబట్టి, కుటుంబమే కేంద్రంగా 300 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి. ప్రస్తుత బడ్జెట్‌లో 500 కోట్లు ఉచిత విద్యుత్ కోసం కేటాయించాలి.

**గ్రామీణ ప్రాంత ఎస్సీ, ఎస్టీలకు ఇంటి స్థలం:** గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రంగంతో పాటు దాని అనుబంధ వృత్తులపై ఆధారపడిన ప్రతి దళిత, గిరిజన కుటుంబాలకు 5 సెంట్ల ఇంటి స్థలం మరియు ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలి. అందుకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయించాలి.

**పట్టణ ప్రాంత ఎస్సీ, ఎస్టీలకు ఇంటి స్థలం:** పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రతి దళిత, గిరిజన కుటుంబాలకు 2 సెంట్ల ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలి. అందుకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయించాలి.

**ఉపాధి పథకాల పునరుద్ధరణ:** ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ద్వారా అందించే స్వయం ఉపాధి పథకాలను పునరుద్ధరించాలి. స్వయం ఉపాధి పథకాలు ఏ సంవత్సరంలో మంజూరయితే ఆ సంవత్సరం లోనే గ్రౌండింగ్ పూర్తిచేయాలి. ప్రతి గ్రామానికి సంవత్సరంలో కనీసం 20 మంది నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి క్రింద రుణాలు మంజూరు చేయాలి. ఎన్ఎస్ఎఫ్‌డిసి, ఎన్ఎస్ఎఫ్‌కెడిసి, ఎన్ఎస్ఎఫ్‌టిసి ద్వారా గతంలో అమలుచేసి తరువాత నిలిపివేసిన పథకాలను పునరుద్ధరించాలి.



కులం పునాదుల మీద దేనినీ సాధించలేం.. ఒక జాతిని, నీతిని నిర్మించలేం. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

**ఉపాధి హామీ పథకం:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని దినాలను 100 రోజుల నుండి 250 రోజులకు పెంచాలి. ప్రతి వ్యక్తికీ కనీసం 500 రూపాయల దినసరి కూలీ ఇవ్వాలి. పట్టణాలకు కూడా ఉపాధి పథకాన్ని వర్తింపచేయాలి. అందుకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయించాలి.

**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు:** 2021 (ఎన్‌సిబిఆర్) నివేదికను పరిశీలిస్తే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం 2 సార్లు, (జనవరి మరియు జులై) ముఖ్యమంత్రి అధ్యక్షతన సమావేశం అవ్వాలి. గణాంకాలను పరిశీలిస్తే 1994-95 నుండి 2019 వరకు మొత్తం 58 సమావేశాలు జరగాల్సి ఉండగా కేవలం 4 సమావేశాలను మాత్రమే నిర్వహించారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఖచ్చితంగా 6 నెలలకు ఒకసారి ముఖ్యమంత్రి అధ్యక్షతన హైపవర్ కమిటీ సమావేశాన్ని తప్పనిసరిగా నిర్వహించాలి. ఈ కమిటీలోకి ఎస్సీ, ఎస్టీ ప్రజాసంఘాలను, ప్రతినిధులను సభ్యులుగా తీసుకోవాలి. అందుకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయించాలి.

**ప్రత్యేక కోర్టులు:** ప్రతి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులను ఏర్పాటుచేసి కేసుల విచారణను వేగవంతం చేయాలి. అందుకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయించాలి.

**అట్రాసిటీ కేసులకు నిధులు మంజూరు:** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పిఓఎస్‌సిఓ కేసుల్లో ఎఫ్ఐఆర్ అయిన వెంటనే రిలీఫ్ అందేలా చర్యలు తీసుకోవాలి. అందుకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయించాలి.

**సఫాయి కర్మచారులకు పెన్షన్:** అపరిశుభ్ర వృత్తులు చేస్తున్న 50 సంవత్సరాలు నిండిన ప్రతి సఫాయి కర్మచారికి నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలి.

**దళిత, గిరిజన మహిళల బడ్జెట్:** దళిత, గిరిజన కులాల మహిళల సాధికారత కొరకు ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలి.

**షాపింగ్ కాంప్లెక్స్‌లు అద్దెకు:** ప్రతి మున్సిపాలిటీ / మండల కేంద్రాల్లో ప్రభుత్వమే షాపింగ్ కాంప్లెక్స్‌లను నిర్మించి దళిత, గిరిజన యువతీ, యువకులకు అద్దెకు ఇవ్వాలి.

**పై అంశాలపై దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ సభ్యులు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రజాప్రతినిధులు, అధికారులను కలిసి బడ్జెట్ ప్రతిపాదనలను ఇవ్వడం జరిగింది. వాటి వివరాలు**

**రాష్ట్ర వ్యాప్తంగా దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ చేసిన కృషి వివరాలు**

| కలిసిన మంత్రులు | రాష్ట్ర స్థాయి అధికారులు | జిల్లాల వారీగా శాసన సభ్యులకు పోస్ట్ ద్వారా పంపినవి | వాట్సప్ / ఇమెయిల్ ద్వారా పంపినవి | ప్రత్యక్షంగా కలిసిన శాసనసభ్యుల సంఖ్య |
|---|---|---|---|---|
| డా. డోలా బాల వీరాంజనేయ స్వామి<br>సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి<br>◆◆◆<br>శ్రీమతి జి. సంధ్యారాణి<br>గిరిజన సంక్షేమ శాఖ మరియు శిశు సంక్షేమ శాఖ | శ్రీ ముద్దాడ రవిచంద్ర, ఐ.ఎ.ఎస్., (చీఫ్ సెక్రటరి టు సిఎం)<br>◆◆◆<br>శ్రీ కె. కన్నబాబు, ఐ.ఎ.ఎస్., (చీఫ్ సెక్రటరి టు గవర్నమెంట్)<br>◆◆◆<br>శ్రీ గంధం చంద్రుడు, ఐ.ఎ.ఎస్., (ఎమ్.డి., స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్)<br>◆◆◆<br>శ్రీ ప్రసన్న వెంకటేష్, ఐ.ఎ.ఎస్., (Secretary, APSWREIS / JC) | విశాఖపట్నం-8<br>చిత్తూరు-10<br>శ్రీకాకుళం-9<br>విజయనగరం-6<br>తూర్పుగోదావరి-13<br>పశ్చిమ గోదావరి-11<br>కృష్ణా జిల్లా-17<br>నెల్లూరు-8<br>కడప-8<br>కర్నూలు-12<br>అనంతపురం-3<br>ప్రకాశం-4<br>గుంటూరు-8 | 32 మందికి | 20 మందికి |
| మొత్తం: 2 | 4 | 117 | 32 | 20 |

**దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర మరియు జిల్లా సభ్యులు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను ప్రభుత్వం పటిష్టంగా అమలు పరచడం కోసం ఏర్పాటుచేసిన జిల్లా మరియు రాష్ట్ర సదస్సులో సభ్యులు వ్యక్తపరచిన విషయాలను వినతిపత్రాల రూపంలో రూపొందించి, ఇద్దరు మంత్రులకు, 4 గురు రాష్ట్ర స్థాయి ఐ.ఎ.ఎస్., అధికారులకు, 6గురు జిల్లా స్థాయి అధికారులకు, 169 మంది ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యులకు ఈ వినతిపత్రాన్ని అందించడం జరిగింది.** ■

# సబ్‌ప్లాన్ అమలుపై జిల్లా సమావేశాలు

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలుపై దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ఆధ్వర్యంలో గుంటూరు, ప్రకాశం బాటప్ల, పల్నాడు, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో అవగాహనా సదస్సులు నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీల సాధికారత కోసం ఉప ప్రణాళికను (సబ్‌ప్లాన్) ప్రభుత్వం సక్రమంగా అమలు చేయాలని సమావేశాల్లో డిమాండ్ చేశారు. ఈ సదస్సుల్లో అన్ని జిల్లాల్లో స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, ప్రభుత్వోద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, పౌర సమాజ ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లా సమావేశాల అనంతరం జిల్లాలోని దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ సభ్యులు సంబంధిత జిల్లాల్లోని ప్రజాప్రతినిధులకు, రాష్ట్ర స్థాయిలో ముఖ్య అధికారులకూ, జిల్లా అధికారులకు సబ్‌ప్లాన్‌ను పటిష్టంగా అమలు చేయాలని వినతిపత్రాలు అందించారు.


ఏలూరు


బాపట్ల


విజయవాడ


ఒంగోలు


గుంటూరు


పల్నాడు



కులం పునాదుల మీద దేనినీ సాధించలేం.. ఒక జాతిని, నీతిని నిర్మించలేం. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

## ప్రభుత్వాధికారులకు, ప్రజా ప్రతినిధులకు బడ్జెట్‌వాచ్ వినతిపత్రాలు ఇస్తున్న దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర మరియు జిల్లా సభ్యులు



ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. బాలవీరాంజనేయ స్వామితో దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్



వినతి పత్రాన్ని స్వీకరిస్తున్న ముద్దాడ రవిచంద్ర, ఐ.ఎ.ఎస్., (చీఫ్ సెక్రటరి టు సిఎం)



వినతి పత్రాన్ని స్వీకరిస్తున్న కె. కన్నబాబు, ఐ.ఎ.ఎస్., ప్రిన్సిపల్ సెక్రటరి, సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖలు



వినతి పత్రాన్ని స్వీకరిస్తున్నగంధం చంద్రుడు ఐ.ఎ.ఎస్., ఎమ్.డి., స్వఛ్ఛాంధ్ర కార్పొరేషన్



ప్రత్తిపాడు శాసనసభ్యులు డా. బి. రామాంజనేయులుకు వినతిపత్రాన్ని ఇస్తున్న గుంటూరు జిల్లా దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ సభ్యులు



బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మకు వినతిపత్రాన్ని ఇస్తున్న జిల్లా దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ సభ్యులు



ఏలూరు శాసనసభ్యులు బి. రాధాకృష్ణకు వినతిపత్రాన్ని ఇస్తున్న జిల్లా దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ సభ్యులు



తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్‌కుమార్ కు వినతిపత్రాన్ని ఇస్తున్న జిల్లా దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ సభ్యులు



# ఎస్సీ, ఎస్టీ కౌలు రైతులకు సి.సి.ఆర్.సి. కార్డులపై అవగాహనా యాత్ర

**రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సాధికారత కొరకు పనిచేస్తున్న డిబిఆర్‌సి దళిత, గిరిజన కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులపై అవగాహనా కార్యక్రమాలను రాష్ట్రం లోని 8 జిల్లాల్లో నిర్వహించింది.**

ఆంధ్రప్రదేశ్‌లో 25 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. రాష్ట్రం లోని సాగు భూమిలో 50 శాతం పైగా సాగు చేస్తున్నది కైలు రైతులే. పంట పండించేది, పెట్టుబడి పెట్టేది, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయేది, చివరకు వ్యవసాయంలో నష్టాలతో అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నది కౌలు రైతులే. వీరిలో ప్రధానంగా  ఎస్సీ, ఎస్టీ కౌలు రైతుల కష్టాలు ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేని పరిస్థితి. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఎస్సీ, ఎస్టీ కౌలు రైతుల కష్టాలను ప్రత్యక్షంగా చూస్తున్న నేపథ్యంలో వారికి సిసిఆర్‌సి కార్డులను ఇప్పించే విధంగా భూస్వాములకు, కౌలు చేసుకుంటున్న ఎస్సీ, ఎస్టీ రైతులకు అవగాహనా కార్యక్రమాన్ని అన్ని జిల్లాల్లో, మండలాల్లో జులై 6 2024 నుండి 28 జులై, 2024 వరకు ప్రకాశం, బాపట్ల, పల్నాడు, గుంటూరు మరియు ఏలూరు జిల్లాల్లో కౌలు రైతుల ప్రచారోద్యమం నిర్విరామంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మండలాల తహశీల్దార్లు, అగ్రికల్చర్ అధికారులు, సచివాలయ సిబ్బంది మొదలైనవారు పాల్గొన్నారు.

కేవలం 11 నెలలకు సంబంధించి కౌలు ఒప్పంద పత్రాలపై భూ యజమాని సంతకం చేస్తేనే కౌలు రైతులకు పంట సాగుదారు హక్కు పత్రాలు (సిసిఆర్‌సి కార్డులు) ఇస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ చాలామంది భూ యజమానులు కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు వచ్చేందుకు సహాయ పడలేదు. చాలా తక్కువ మంది, అంటే సుమారు 3 నుండి 5% కౌలు రైతులు మాత్రమే కౌలు కార్డులు పొందినట్లు కొన్ని సర్వేలు చెబుతున్నాయి.

ప్రకృతి వైపరీత్యాల కారణంగా దెబ్బతిన్న పంటలకు ఇచ్చిన ఇన్‌పుట్స్ సబ్సిడీ గానీ, పంటల బీమా పరిహారం గానీ కౌలు రైతులకు దక్కక చాలామంది కౌలు రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారికి సహాయ సహకారాలు అందించాల్సిన బాధ్యత ప్రతి భూ యమజాని, ప్రభుత్వం పై ఉందని అందుకు అవసరమైన ప్రచారాన్ని అన్ని గ్రామాల్లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ నిర్వహించింది.

బ్యాంకర్లు ఒక సర్వే నంబరుపై ఒకరికి మాత్రమే పంట రుణం ఇవ్వాలని నిబంధన ఉందని, అదే సర్వే నంబర్ పై మరొకరికి కౌలు రైతుకు రుణం ఇవ్వడం సాధ్యం కాదని చెబుతున్న నేపథ్యంలో భూ యజమానులకు ఇస్తున్న పంట రుణాలను పంటేతర రుణాలుగా మార్చి, పంట రుణాలు మాత్రం వాస్తవ సాగుదారులు అయిన కౌలు రైతులకు ఇచ్చేలా నిబంధనలు మార్చాలని డిబిఆర్‌సి డైరెక్టర్ అల్లడి దేవకుమార్ సూచించారు. పంటసాగుదారు చట్టంను సవరించి ప్రతి ఎస్సీ, ఎస్టీ కౌలు రైతును ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వం నియమించిన రాధాకృష్ణ కమిషన్ కౌలు రైతుల సంక్షేమానికి చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు.

ప్రకాశం, బాపట్ల దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు ప్రకాశం జిల్లాలో నిర్వహించిన ప్రచారోద్యమంలో మాట్లాడుతూ, 2011 భూ అధీకృత సాగుదారు చట్టంగానీ, 2018 పంట సాగుద్వారా హక్కు చట్టం గానీ, భూ యజమానుల భూమి హక్కుకు పూర్తి గ్యారంటీ కల్పించినట్లే, ప్రస్తుత చట్టంలో కూడా మార్పులు చేర్పులు చెయ్యాలని అభిప్రాయపడ్డారు.



వినయం, శీలం లేని విద్యావంతుడు మృగం కంటే ప్రమాదకరం. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

## పల్నాడు జిల్లా:

ప్రతి కౌలు రైతుకు పంట సాగుదారు కార్డు (సిసిఆర్‌సి) జారీచేసి బ్యాంకుల ద్వారా పంట రుణాలు ఇప్పించాలని డిబిఆర్‌సి రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో పంట సాగుదారుల హక్కు చట్టంపై ఆటో ప్రచార ఉద్యమ కార్యక్రమాన్ని నందిగామ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు. మల్లెల చిన్నప్ప మాట్లాడుతూ సత్తెనపల్లి మండలం నందిగామ, అబ్బూరు, ఫణిదం, భట్లూరు గ్రామాలలో కౌలు రైతుల ప్రచార ఉద్యమం నిర్వహించామని, పంట సాగుదారు కార్డుదారులందరికీ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో క్రాప్ లోన్లు మంజూరు చేయడం, కిసాన్ క్రెడిట్ కార్డులు అందించడం, వివిధ రుణ సంస్థల నుంచి తీసుకున్న రుణాన్ని ఇంతవరకు చెల్లించని రైతులకు తిరిగి రుణం చెల్లించేటప్పుడు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. సాగుదారు కార్డు పొందిన వారికి ఆ భూమిపై ఎటువంటి హక్కులు రావని, కేవలం పంట రుణాలు, బీమా, సబ్సిడీ వంటి ప్రభుత్వ మద్దతు పొందడానికి మాత్రమేనని, కార్డుపై సాగుదారు బ్యాంకు నుంచి పంట రుణాలు తీసుకున్నట్లయితే దానిని కట్టే బాధ్యత పూర్తిగా కౌలుదారునిదే అన్నారు. యజమానిపై ఎటువంటి భారం ఉండదని, కనుక భూ యజమానుల ం సాగుదారులకు సాగుదారు కార్డు పొందడానికి సహకారం అందించాలని కోరారు. కౌలు రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, వారికి పూర్తి సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో డీబీఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్లు మేడే వెంకటరమణ, కోటిరత్నం, సాంబయ్య, అన్ని గ్రామాలలోని స్థానిక కౌలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



రాజుపాలెం గ్రామంలో సిసిఆర్‌సి ప్రచారంలో డిబిఆర్‌సి ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది

## ప్రకాశం జిల్లా:

ప్రతి కౌలు రైతుకు పంట సాగుదారు కార్డు జారీ చేసి బ్యాంకుల ద్వారా పంట రుణాలు ఇప్పించాలనే లక్ష్యంలో ప్రభుత్వం ప్రతి రెవెన్యూ గ్రామంలో రైతు సేవా కేంద్రాల వద్ద అవగాహన సదస్సులు నిర్వహించిందని ముండ్లమూరు తహశీల్దార్ తెలిపారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో డిబిఆర్‌సి బడ్జెట్‌వాచ్ కోఆర్డినేటర్ డా. రమణమూర్తి, ఏరియా కోఆర్డినేటర్ వెంకట్రావు మరియు నాగమణి ఆధ్వర్యంలో ఆటో ప్రచార ఉద్యమం కార్యక్రమం నిర్వహించారు. డా. బొట్లగుంట రమణమూర్తి మాట్లాడుతూ గ్రామాలలో కౌలు రైతులకు అవగాహన కోసం ప్రచార ఉద్యమం నిర్వహించామని అన్నారు.

ఎమ్మార్వో మాట్లాడుతూ పంట సాగుదారుల కార్డు దారులందరికీ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో క్రాప్ లోన్లు మంజూరు చేయడం, కిసాన్



ప్రత్తిపాడు సిసిఆర్‌సి ప్రచారంలో డిబిఆర్‌సి ప్రతినిధులు, స్థానిక రైతులు

**జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన కార్యక్రమాల వివరాలు**

| వ. సంఖ్య | జిల్లా పేరు | మండలాల సంఖ్య | గ్రామాల సంఖ్య | ఇచ్చిన వినతిపత్రాల సంఖ్య | సిసిఆర్‌సి కార్డు కోసం దరఖాస్తు చేసినవారి సంఖ్య | పాల్గొన్న ప్రభుత్వ అధికారుల సంఖ్య | పాల్గొన్న రైతుల సంఖ్య |
|---|---|---|---|---|---|---|---|
| 1 | ప్రకాశం | 5 | 39 | 8 | 148 | 41 | 700 |
| 2 | పల్నాడు | 6 | 33 | 24 | 144 | 185 | 2379 |
| 3 | గుంటూరు | 3 | 10 | 0 | 0 | 1 | 2500 |
| 4 | ఏలూరు | 5 | 18 | 9 | 50 | 47 | 1291 |
| 5 | బాపట్ల | 1 | 1 | 1 | 0 | 5 | 90 |
| మొత్తం | **5** | **20** | **101** | **42** | **342** | **279** | **6960** |

క్రెడిట్ కార్డులు అందించడం, వివిధ రుణ సంస్థల నుండి తీసుకున్న రుణాన్ని ఇంతవరకు చెల్లించని రైతులకు తిరిగి రుణం చెల్లించేటట్లు అవగాహన కల్పించడం, కౌలు రైతులతో మాట్లాడి సంతకాలు చేయించే విధంగా రైతులతో మాట్లాడి రాష్ట్ర వ్యాప్తంగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, సాగుదారు కార్డు పొందినవారికి ఆ భూమిపై ఎటువంటి హక్కులు రావు, కేవలం పంట రుణాలు, పంటల బీమా, సబ్సిడి వంటి ప్రభుత్వ మద్దతును పొందడానికి మాత్రమే ఈ కార్డు ఉపయోగపడుతుందని, కౌలు సాగుదారు బ్యాంకు నుండి పంట రుణాలు తీసుకున్నట్లయితే దానిని తిరిగి కట్టే బాధ్యత పూర్తిగా కౌలుదారు మీదే ఉంటుందని కనుక భూ యజమానులారా మీరు ఎలాంటి సంకోచం లేకుండా మీ సాగుదారులకు సాగుదారు కార్డు పొందడానికి మీవంతు సహకారం అందించాలన్నారు.

**ఏలూరు జిల్లాలో** ఈపూరు, పెదపాడు, నాయుడుగూడెం, పొత్తూరు, సుందరరావుపేట, ధర్మాజీగూడెం, సందెపుగూడెం, తడికెలపూడి, అంకన్నగూడెం, కొప్పాక మరియు పినకడిమి గ్రామాల్లో కౌలు రైతుల ప్రచారోద్యమం డిబిఆర్‌సి ఆధ్వర్యంలో నిర్వహించారు.

**ఈ కార్యక్రమాల్లో డిబిఆర్‌సి రీజనల్ కోఆర్డినేటర్లు– దార్ల కోటేశ్వరరావు, మల్లెల చిన్నప్ప, ఏరియా కోఆర్డినేటర్లు– ఎస్. జ్యోతి, జి. ఝాన్సీ, నిర్మల, వెంకట రమణ, కోటిరత్నం, నాగమణి మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.** ■



డిబిఆర్‌సి కార్యాలయాన్ని సందర్శించడానికి విచ్చేసిన ప్రముఖ పత్రికా సంపాదకులు, కవి శ్రీ **సతీష్‌చందర్** మరియు శ్రీమతి **గౌరీ చందర్** గార్లకు భారత రాజ్యాంగ ప్రవేశికతో కూడిన జ్ఞాపికను బహూకరిస్తున్న డిబిఆర్‌సి డైరక్టర్ **అల్లడి దేవకుమార్** మరియు **డా. జి. ఉమామహేశ్వరరావు, డా. పారా రమేష్, డా. సి.హెచ్. మాణిక్యరావు.**



నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు జనంకోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

# దళిత ఆదివాసీలు అంబేడ్కర్‌ను అర్థం చేసుకోవడం ద్వారానే రాజ్యాధికారంలో వాటా పొందవచ్చు

– ప్రొఫెసర్ శ్రీపతి రాముడు



ఇన్‌సెట్‌లో ప్రొఫెసర్ శ్రీపతిరాముడు

- దళిత ఉద్యమాల పంథా మారాలి
- మారుతున్న పరిస్థితులను అధ్యయనం చేయాలి
- రాజ్యాధికారం సాధనలో అంబేద్కర్ మార్గమే అనుసరణీయం
- అంబేద్కర్, కాన్షీరాం వెలుగులో పనిచేయాలి
- దళిత ఉద్యమాలు-దళిత రాజకీయాలు- ఒక పునరాలోచన సదస్సులో సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ శ్రీపతి రాముడు

**దళిత ఆదివాసీలు** అంబేద్కర్‌ను అర్థం చేసుకోవడం ద్వారానే రాజ్యాధికారంలో తమ వాటాను పొందవచ్చని ప్రొఫెసర్ శ్రీపతిరాముడు అన్నారు. “దళిత ఉద్యమాలు–దళిత రాజకీయాల ు–ఒక పునరాలోచన” అనే అంశంపై డా॥ అంబేడ్కర్ విజనామ కేంద్రం ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వంహించిన సెమినార్‌లో సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీపతి రాముడు ప్రధానోపన్యాసం చేశారు. ఈ సెమినార్‌కు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ డైరక్టర్ అల్లడి దేవకుమార్ అధ్యక్షత వహించారు. సమాజంలో అన్ని రంగాల్లో నిర్లక్షిత వర్గంగా వున్న దళత ఆదివాసీలు రాజ్యాధికారం దిశగా చైతన్యోముఖులై పయనించే క్రమంలో డా॥ అంబేడ్కర్ మాత్రమే సరైన వెలుగు బాటను చూపించగల రని రాముడు అన్నారు. దళిత రాజకీయాలు ఎప్పటికప్పుడు తమ పంథాలను మార్చుకోవాలి. స్థానికంగా, దేశీయంగా, అంతర్జాతీయంగా వస్తున్న మార్పులను అర్థం చేసుకుని అంబేడ్కర్ రాజకీయ, సామాజిక తాత్విక బోధనలకు అనుగుణంగా ముందుకు సాగాలన్నారు. దళిత రాజకీయాలు తమ పంథాను మార్చుకోవాలని, తాను పదేళ్ల క్రితం చెప్పిన విషయాలు ఇప్పుడు నిశ్చల నీటిలో ప్రతిబింబంలా కనబడుతున్నాయని అన్నారు. డా॥ అంబేడ్కర్ అన్ని అంశాలపై సమగ్ర అధ్యయనం చేసి గ్రంధాల రూపంలో లిఖితం చేసి తరువాత తరాలకు అందించారు. ఇప్పుడు దళిత ఉద్యమాల్లో, నాయకుల్లో స్ట్రాటజీ (వ్యూహం) లేకుండా పోయింది. దళిత బహుజన సమాజంలో మార్పు రావాలి లంటే ఒక ప్రణాళిక అవసరం.. రాజకీయంగా ఎదగడానికి మనం అంబేడ్కర్, కాన్షీరాం లాగా ఆలోచన చేయాలి. రాజకీయ పార్టీలతో కలిసి ప్రయాణం చేసి రాజ్యంలో వాటా పొందేలా వ్యూహాత్మక ప్రణాళిక రూపొందించుకోవాలి. వాతావరణంలో మార్పు వచ్చినప్పుడు మనం ఎలా అలవాటు చేసుంటామో దళిత సమాజం కూడా రాజకీయంగా మారాలి అని రాముడు ఉద్భోధించారు.

ప్రస్తుతం దళిత, బహుజన సమాజం రాజకీయంగా వెనుకబడి ఉంది. ప్రపంచవ్యాప్తంగా లియో లిబరల్ పాలిటిక్స్ లో గ్రూపులు తగ్గి ఇండివిద్యువల్ (వ్యక్తిగత) తత్వం పెరిగిపోవడం కూడా ఒక కారణం అని అభిప్రాయపడ్డారు. లిబరల్ పాలిటిక్స్‌లో కలెక్టివ్‌నెస్ ఉంటుంది. అంబేడ్కర్ తత్వం కూడా లిబరల్. అందుకే మన సమాజం గురించి ఆలోచించాడు. అందకు దళితుల ఆత్మగౌరవం గురించి మాట్లాడాడు. జిగ్మన్ బార్మన్ అనే జర్మన్ సోషియాలజిస్టు With the Rise of neo liberal politics the scial collectiveness colllaps and individual has come to for caste అంటారు. ఇలాంటి సమయంలో మన ఉద్యమం ఎలా ఉండాలి? ఎలా చెయ్యాలి? ఎలా మారాలి? అనేది ప్రధాన సమస్య...ఇప్పుడు వ్యవస్థ మారినప్పుడు మనం కూడా మారాలి...కానీ అంబేడ్కర్ చెప్పిన కాన్సెప్ట్ మారకుండా మనం ఎలా చేసే ఉద్యమాల్లో మనం నిలదొక్కుకుంటాము అనేది మనం ఆలోచించాలి. ఈ కోణంలోనే నేను ఈ మధ్యకాలంలో ఒక ఆర్టికల్ రాశాను...అదే అంశాన్ని ప్రధానంగా ఇక్కడ ప్రస్తావిస్తాను. అది ఏ మంటే ద థింకింగ్ దళిత్ మూమెంట్ అండ్ దళిత్ పాలిటిక్స్. ఇది చాలా పరిశోధన చేసి రాసిన ఆర్టికల్. ఇప్పుడు నేను గమనించిన ప్రధాన అంశం దళిత ఉద్యమాల్లో అంబేడ్కర్ కనిపించడం లేదనేది నా అభిప్రాయం. కానీ ప్రతి ఒక్కరికీ కొన్ని లిమిటేషన్స్ ఉన్నాయి, దళిత ఉద్యమాల్లో ఉద్యమాల్లో ఉన్న చాలామంది లెఫ్ట్ ఉద్యమాల నుంచి వచ్చారు. వారు కార్ల్ మార్క్స తోపాటు అంబేడ్కర్‌ను పూర్తిగా అర్థం చేసుకోలేకపోయారు. లెఫ్ట్ ఉద్యమాల్లో ప్రధానంగా “దున్నేవాడిదే భూమి..ప్రపంచ కార్మికులారా ఏకంకండి” అనే నినాదాలు ఉంటాయి. దళిత ఉద్యమాల్లో ఇక్కడ “జైభీమ్, మాస్టర్ కీ, పే బ్యాక్ టు సొసైటి” అనే నినాదాలు ఉంటాయి. ఇంతకు మించి మనం ఏమి చెయ్యాలి..ఏమిచేస్తే మన జీవితాలు మారతాయి అనేది మనము ఆలోచించలేదు. అలా ఆలోచించి ఉంటే మనం వేరే స్థాయిలో రాజకీయాల

ం చేసేవాళ్ళమని రాముడు తెలిపారు. అంబేద్కర్ లేకుండా దళిత ఉద్యమాలు ఉన్నాయని నేను అనుకుంటున్నాను.. రాజకీయాలకు సంబంధించి మనము మాట్లాడుకుంటే అంబేద్కర్ కూడా దళితేతర కులాలతో కలిసి రాజకీయాలు చెయ్యాలని చెబుతాడు. ఇది చాలా స్ట్రాటజిక్ (వ్యూహాత్మక) పాయింట్, షెడ్యూల్డ్ క్యాస్ట్ ఫెడరేషన్ మీటింగ్ జరిగినప్పుడు అది to overcome by healuness scheduled caste people must learn from upper caste అని అంటారు. అది ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది.

ప్రస్తుతం దళితులు సమాజంలో ఒంటరయ్యారు. అంబేద్కర్ రాజకీయాల గురించి మాట్లాడేటప్పుడు 2 అంశాలను ప్రధానంగా మాట్లాడతాడు...పూనేలో ఆయన ప్రసంగిస్తూ, ఏ గ్రూపుతో అయినా సోషల్ అలయెన్స్ ఉండాలని అంటాడు..ఎస్సీలు, బీసీలతో అలయెన్స్ పెట్టుకోమంటాడు. ఒక పెద్ద సమూహంగా ఉన్నప్పుడు ఇతరులు మన దగ్గరకు వస్తారు...తద్వారా రాజకీయంగా మనకు ఒక అవకాశం వస్తుంది. ప్రస్తుతం ఎస్సీలు రాజకీయంగా వ్యూహాలు పన్నలేరు...మూసపద్ధతిలో కాకుండా మారుతున్న సమాజ పురిస్థితులకు అనుగుణంగా మనం రాజకీయాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రణాళికలను రూపొందించుకుంటే దళితులకు రాజ్యాధికారం సాధ్యమే అని అభిప్రాయపడ్డారు.

ఈ సెమినార్‌లో గుంటూరు, ఎన్టీఆర్, ఏలూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల నుంచి 150 మంది పాల్గొన్నారు. ■

# ప్రభుత్వ పథకాలు - స్వయం ఉపాధిపై అవగాహన కార్యక్రమం

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఎస్సీ, ఎస్టీల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలోని ఏలూరు, గుంటూరు, పల్నాడు, బాపట్ల మరియు ప్రకాశం జిల్లాల్లో వివిధ అవగాహనా కార్యక్రమాలను వివిధ ప్రభుత్వ సంస్థలతో కలిసి నిర్వహిస్తూ ముందుకు సాగుతుంది.**

ప్రకాశం జిల్లా, ముండ్లమూరు మండలంలోని సింగనపాలెం గ్రామంలో ఏప్రిల్ 8, 2024న దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ మహిళలకు ప్రభుత్వ ప్రభుత్వ పథకాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించగా డిబిఆర్‌సి ప్రతినిధి ఎమ్. వెంకట్రావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కొరకు తమ సంస్థ పనిచేస్తుందని, ప్రధానంగా మహిళల సాధికారతే లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మహిళలు లేవనెత్తిన వచ్చిన అంశాలు మరియు సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకొనివెళ్ళి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.



పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం గోళ్ళపాడు ఎస్టీ కాలనీలో నివాసం ఉంటున్న చెంచుల కుటుంబాలను డిబిఆర్‌సి ప్రతినిధుల ం 4.6.2024న కలిశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజనల్ కోఆర్డినేటర్ చిన్నప్ప, ఏరియా కోఆర్డినేటర్ ఎమ్.వి. రమణ పాల్గొనగా స్థానిక మహిళలు 30 మంది పాల్గొన్నారు. చిన్నప్ప మాట్లాడుతూ, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ దళిత ఆదివాసీల సాధికారత కోసం పనిచేస్తుందని, ఈ ప్రాంత ప్రజలకు ఆర్థికంగా ఎదగటానికి, సామాజికంగా గౌరవం పొందడానికి తమవంతు ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఏరియా కోఆర్డినేటర్ ఎమ్. రమణ మాట్లాడుతూ, చిన్న కుటీర పరిశ్రమలు స్థాపించుకోవాలని ఆసక్తిగా ఉన్నవారు తమ పేర్లు నమోదు చేసుకుంటే వారికి సోప్ ఆయిల్, ఫినాయిల్, జండూబామ్, సర్ఫ్ మొదలైన వాటికి ఉచితంగా శిక్షణ ఇస్తామని తెలుపగా సుమారు 20 మంది తమ పేర్లు నమోదు చేసుకున్నారు.

పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం, రాజుపాలెంలో యూనియన్ బ్యాంక్, డిబిఆర్‌సి సంయుక్తంగా దళిత ఆదివాసీ మహిళలకు స్వయం ఉపాధి కొరకు ఫినాయిల్ మరియు సోప్‌లు తయారు చేసుకొని అమ్మడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తారనే లక్ష్యంతో ఉచితంగా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 3వ తేది 2024న రాజుపాలెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ప్రతినిధులు రాజశేఖర్, అంజలి మరియు సిబ్బంది పాల్గొనగా డిబిఆర్‌సి ప్రతినిధులు మల్లెల చిన్నప్ప, ఏరియా కోఆర్డినేటర్లు ఎమ్.వి. రమణ, జి. కోటిరత్నం, సుమారు 30 మంది మహిళలు పాల్గొన్నారు. ■



ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదు, ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

కేస్ స్టడీ

డిబిఆర్‌సి ప్రోద్బలంతో బాధితులకు అండగా నిలిచిన స్వచ్ఛంధ సంస్థలు, ప్రభుత్వాధికారులు



# వలస కార్మికులకు అండగా డిబిఆర్‌సి
# వెట్టిచాకిరీ, దోపిడీ నుంచి ఛత్తీస్‌గఢ్ కార్మికులకు విముక్తి

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్** వలస కార్మికులకు అండగా నిలిచింది. వెటిచాకిరీ, వేధింపుల నుంచి ఛత్తీస్‌గఢ్ కార్మికులను విముక్తి చేసింది. పొట్ట చేతపట్టుకుని ఛతీస్‌గఢ్ నుంచి తూర్పుగోదావరి జిల్లా సామర్లకోటకు వచ్చి ఇటుకల పరిశ్రమలో పనిచేస్తూ యజమాని దోపిడీకి గురవుతున్న వారికి డిబిఆర్‌సి అండగా నిలిచింది. చట్టబద్ధంగా వారికి రావల సిన డబ్బును యజమాని నుంచి ఇప్పించటమే కాకుండా వారిని సురక్షితంగా సొంత రాష్ట్రం పంపించింది. ఆ వివరాలను ఆ కార్మికుల నుంచే తెలుసుకుందాం..

◆◆◆

**నా పేరు రామ్ భాస్కర్.** నేను ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి తూర్పుగోదావరి జిల్లా లోని సామర్లకోటకు పొట్టకూటి కోసం వలస వచ్చి ఇటుకల పరిశ్రమలో పనిచేస్తున్నాను. నాతోపాటు ఛత్తీస్‌గఢ్ నుండి 13 మంది కార్మికులు వలస వచ్చారు. ఇటుకలబట్టీ వ్యాపారి రాంబాబు ఆరు నెలల పని హామీ ఇచ్చి ఒప్పందం చేసుకోవటంతో ఇక్కడకు వచ్చాము. ఒప్పందం ప్రకారం పనిలోకి వచ్చిన తరువాత మాకు రూ. 40 వేలు చెల్లించాల్సి ఉన్నా ఇంతవరకు ఇవ్వలేదు. మాకు అవసరమైన నిత్యావసర వస్తువులు కూడా అందించడం లేదు. మేము ఏదన్నా అవసరమైన వస్తువులు కొనడానికి వెళ్ళాల న్నాకూడా వెళ్ళనివ్వడం లేదు. మాకు పని ప్రదేశంలో కావాల్సిన సాధారణ సౌకర్యాలు కూడా అందించడం లేదు. ఆడవారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కూడా పట్టించుకోవడం లేదు. ఇటుకల వ్యాపారి రాంబాబు ముందస్తుగా చెల్లించాల్సిన డబ్బులను చెల్లించకపోగా రోజుకు 16 గంటలు నుండి 18 గంటల వరకు పని చేయాలని ఒత్తిడి చేస్తున్నారు. మమ్మల్ని కులం పేరుతో దూషిస్తూ, చాలా ఘోరంగా అవమానిస్తూ ఉన్నాడు. మేము ఈ బాధల నుండి మా సొంత రాష్ట్రం వెళ్లలన్నా కూడా వెళ్లనీయకుండా వేధిస్తున్నాడు. మేము కూడా ఊరు కాని ఊరు వచ్చి ఏ సంపాదనా లేకుండా ఇళ్లకు వెళ్లలేని పరిస్థితుల్లో అవమానాలు ఎదుర్కొంటూ జీవిస్తున్నాము. ఇవ్వవలసిన డబ్బులు ఇవ్వమని అడిగినందుకు మహిళలని కూడా చూడకుండా మా ఆడవాళ్లని తీవ్రంగా కొట్టాడు.



ఇలాంటి గత్యంతరం లేని పరిస్థితుల్లో మేము డిబిఆర్‌సి ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఇండియన్ లేబర్‌లైన్ (టోల్ ఫ్రీ నెంబరు 1-800-833-9020) ను సంప్రదించాం...

23.05.2024 తేదీన డిబిఆర్‌సి సిబ్బంది వెంటనే స్పందించి స్థానిక కార్మికశాఖ అధికారులకూ, తూర్పుగోదారి జిల్లా కలెక్టర్, జిల్ల పోలీస్, రెవిన్యూ డివిజినల్ అధికారులకు సమాచారం అందించారు. ఆ మరుసటి రోజే 24.05.2024 తేదీన కార్మిక శాఖ అధికారులు, పోలీస్ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా మా దగ్గరకు వచ్చి మాతో మాట్లాడి మాకు వెంటనే సహాయం చేశారు. ఈ క్రమంలో అక్కడే స్థానికంగా ఉన్న బచ్‌పన్ సంస్థ ప్రతినిధులు కూడా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ద్వారా సహాయ, సహకారాలు అందించారు. అనంతరం ఇటుకల వ్యాపారి ప్రభుత్వ అధికారుల సమక్షంలో ఇవ్వాల్సిన బాకీ డబ్బులను రూ. 39 వేలు, స్వతం ఖర్చులతో మమ్మల్ని మా సొంత రాష్ట్రం ఛత్తీస్‌గఢ్‌కు పంపించారు. ఈ ప్రయాణంలో మాకు వెన్నంటి ఉండి మాకు సహాయ సహకారాలు అందించి మాకు న్యాయం జరిగేలా చేసిన డిబిఆర్‌సి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ■

**– తిరితి రామ్ భాస్కర్,** వలస కార్మికుడు, ఛత్తీస్‌గఢ్

నీ బానిసత్వాన్ని నీవే పోగొట్టుకోవాలి. అందుకే దేవుడి మీదగానీ, మహానుభావుల మీదగానీ ఆధారపడవద్దు. - డా॥ బి. ఆర్. అంబేద్కర్



గుంటూరు జిల్లా ప్రత్తిపాడు గ్రామ సభ్యులతో కలిసి సీజనల్ మ్యాప్‌ను రూపొందిస్తున్న డిబిఆర్‌సి ప్రతినిధులు

# భాగస్వామ్య పద్ధతిలో గ్రామీణ విశ్లేషణ (పిఆర్ఎ) నిర్వహించిన దళిత బహుజన రిసోర్స్ సెంటర్

**దళిత** బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్రంలోని దళిత ఆదివాసీల సంక్షేమం, సాధికారత కొరకు పాటుపడుతూ వారిని మంచి నాయకులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గత 30 సంవత్సరాలకు పైగా కృషి చేస్తూ ఉంది. ఈ క్రమంలో రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువత, రైతులు, మహిళలు మరియు చిన్న పిల్లల ప్రస్తుత స్థితిగతులు తెలుసుకోవాలని రాష్ట్రం లోని ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల మరియు ప్రకాశం జిల్లాలో భాగస్వామ్య పద్ధతిలో గ్రామీణ విశ్లేషణ- (పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ - పిఆర్ఎ) నిర్వహించింది.

పిఆర్ఎ లో భాగంగా ఏలూరు లోని తడికెలపూడి, ప్రకాశం జిల్లాలోని పోతవరం, బాపట్ల జిల్లాలోని రాజీవ్‌గాంధీ కాలనీ, గుంటూరులోని ప్రత్తిపాడు గ్రామాల్లో మే 21, 22, 2024న మరియు గుంటూరులోని అంబేద్కర్ కాలనీ, పల్నాడు లోని కొవ్వలి, ప్రకాశం జిల్లాలోని లక్కవరం, బాపట్ల లోని జెకె కాలనీల్లో మే 27 మరియు 28, 2024 తేదీలలో డిబిఆర్‌సి సభ్యులు ఉండి పిఆర్ఎ నిర్వహించారు.

ఈ పిఆర్ఎ లో ప్రధానంగా ప్రజలను 4 వర్గాలుగా విభజించి సమాచారాన్ని సేకరించడం జరిగింది.

**1) మహిళలు 2) రైతులు 3) యువతీ యువకులు 4) చిన్న పిల్లలు**

అన్ని జిల్లాల్లో నిర్వహించిన పిఆర్ఎలో మొదటి విడతగా గ్రామంలో ఉన్న కీ ఇంఫార్మెంట్స్ మరియు గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించిన అనంతరం గ్రామ సభ్యులతో కలిసి డిబి

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ డైరక్టర్ అల్లడి దేవకుమార్** పిఆర్ఎ గురించి ప్రస్తావిస్తూ, డిబిఆర్‌సి దళితుల సాధికారత కొరకు అవసరమైన ప్రణాళికల ను రూపొందించి ఆ ప్రణాళికలను సక్రమంగా అమలు చేయుట కొరకు సంబంధిత ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సంస్థలతో పంచుకోవడం మరియు చర్చించడం వల్ల వారి అభివృద్ధి కొరకు సహాయపడుతుందని, అందుకొరకు డిబిఆర్‌సి నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రభుత్వ అధికారులకు గ్రామీణ ప్రజలకు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సంస్థ కృతజ్ఞతలు తెలుపుతున్నదని అన్నారు.



జీవితంలో విలువలు నేర్పించేదే నిజమైన విద్య. - డా॥ బి. ఆర్. అంబేద్కర్



ఏలూరు జిల్లా కొవ్వలి గ్రామ చిత్రపటాన్ని రూపొందిస్తున్న డిబిఆర్‌సి ప్రతినిథులు మరియు గ్రామ సభ్యురాలు



ప్రకాశం జిల్లా, లక్కవరం గ్రామ మహిళలతో గ్రామీణ విశ్లేషణపై చర్చిస్తున్న డిబిఆర్‌సి బృందం

ఆర్‌సి టీం గ్రామం మొత్తం పర్యటించి అక్కడ ఉన్న వనరుల్ని, సదుపాయాలను, అవసరాలను గుర్తించడం స్థానికంగా ఉన్న కొంతమంది వ్యక్తులతో ముఖాముఖి ఇంటర్వ్యూ ద్వారా సమాచారం సేకరించడం, సచివాలయ సిబ్బందితో మాట్లాడి స్థానిక ప్రజల అవసరాలు, సమస్యలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మొదలైన అంశాలను గురించి సమాచారాన్ని సేకరించడం, అనంతరం గ్రామంలో ఉన్న మహిళలు, యువకులు మరియు రైతులతో ఎఫ్‌జిడి నిర్వహించి వారి సమస్యలు, అవసరాలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు గురించి సమాచారాన్ని సేకరించడం జరుగుతుంది.

అనంతరం సేకరించిన సమాచారం ఆధారంగా సోషల్ మ్యాప్, రిసోర్స్ మ్యాప్, వెల్త్ ర్యాంకింగ్, సీజనల్ మ్యాప్‌లపై చార్టులను తయారుచేసి అవి సరైన విధంగా ఉన్నాయా లేవా అనేది సంబంధిత గ్రామాల ప్రజల అభిప్రాయాలను సేకరించి వారి సూచనలను పరిగణనలోకి తీసుకొని రిపోర్టులను రూపొందించారు. ■

# వేస్ట్ పిక్కర్ల పరస్పర సహాయక సహకార పొదుపు మరియు పరపతి సంఘం లిమిటెడ్ విజయవాడ, గుంటూరు సర్వసభ్య సమావేశాలు




**వేస్ట్ పిక్కర్లలో సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మార్పు కోసం డిబిఆర్సి సహకారంతో ఏర్పడిన కోఆపరేటివ్ సొసైటి సర్వసభ్య సమావేశము గుంటూరు మరియు విజయవాడలలో నిర్వహించగా కోఆపరేటివ్ సభ్యులు, సిఇఒ శామ్యూల్ అనిల్‌కుమార్, సూపర్‌వైజర్ బి. రమేష్ పాల్గొన్నారు.**

జూన్ 13, 27 తేదీలలో ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల వేస్ట్ పిక్కర్ల సహకార సంఘం యొక్క సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా కోఆపరేటివ్ సొసైటి సిఇఓ, సి.హెచ్. శామ్యూల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఈ సంఘం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని తెలియజేస్తూ సభ్యుల మధ్య పరస్పర సహకారం, ప్రజాస్వామ్య పద్ధతిన సమర్థవంతమైన ఆర్థిక సేవలను అందించడం ద్వారా వేస్ట్ పిక్కర్ల ఆర్థిక, సామాజిక మరియు సాంస్కృతిక అభివృద్ధిని సాధించడం సాధ్యమవుతుందని అన్నారు. లింగ వివక్ష నిర్మూల న మరియు ఇతర సమస్యల పరిష్కారానికై కృషి చేయడం మన అందరి బాధ్యత అన్నారు. గుంటూరు, విజయవాడలలో ఉన్న వేస్ట్ పిక్కర్లను ఈ సహకార సంఘంలో సభ్యులను చేయాలని పిల ుపునిచ్చారు. ఎవరైతే చెత్త కాగితాలు ఏరుకొని అమ్ముకుంటున్నారో వారందరికోసం స్క్రాప్ షాప్ ఏర్పాటు చేశామని, స్క్రాప్ షాప్‌కు సరుకు అమ్మడం ద్వారా బయట షాపుల కంటే 2 రూ॥లు అధికంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనిద్వారా వేస్ట్‌పిక్కర్ల ఆదాయం పెరుగుతుందని, బయటి షాపులవారు అడ్వాన్స్ ఇచ్చి వేస్ట్ పిక్కర్ల సరుకుకు తక్కువ ధరకు కొనడం, కాటాలు సరుకు బరువును తక్కువగా చూపడం వంటివి జరుగుతున్నాయన్నారు. అదే మన షాప్‌లో సరైన కాటాతో వేస్ట్ పిక్కర్లకు మంచి ధర లభించేలా చేస్తున్నామన్నారు, ఆర్థికంగా ఎవరూ నష్టపోకూడదనే లక్ష్యంతో ఈ షాపును ఏర్పాటు చేశామన్నారు మరియు 4 నెలల ం ఎవరైతే పొదుపు చేసుకుంటారో వారికి సొసైటి ద్వారా రుణం తీసుకునే అవకాశం ఉంది అని, ప్రతి సంవత్సరం పాలకవర్గ సభ్యులను ఎన్నుకోవడం, వేస్ట్ పిక్కర్లు అభివృద్ధి చెందడానికి సొసైటి ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలియజేశారు. వారి ఇంట్లో పరిస్థితులకు, పిల్లల చదువులకు, హాస్పటల్ ఖర్చులకు తీసుకున్న రుణాలు వాడుకోవాలన్నారు.

## సొసైటి వల్ల కలుగు ఉపయోగాలు:

విజయవాడ సొసైటి సిఇఒ పి. రమాదేవి మాట్లాడుతూ విజయవాడ కోఆపరేటివ్ సొసైటి 2021 లో స్థాపించామని అప్పటి నుండి సంఘం యొక్క ఉపయోగాలను ప్రతి వేస్ట్ పిక్కర్ ఇంటికి, వారి ఏరియాలకు వెళ్ళి వివరిస్తున్నామన్నారు. ప్రతి వేస్ట్ పిక్కర్ ఈ సంఘంలో సభ్యత్వం పొందాలన్నారు. రూ. 50/–లు చెల్లించి సంఘంలో సభ్యత్వం తీసుకోవడం వల్ల వారి అవసరాలను, ప్రభుత్వ పథకాలు మీకు వచ్చే విధంగా ఈ సంఘం చూసుకుంటుంది అని తెలియజేశారు. భవిష్యత్‌లో ఈ సంఘం అభివృద్ధి చెందే విధంగా



దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి. - డా॥ బి. ఆర్. అంబేద్కర్




ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు. ప్రతి 3 నెలలకు ఒకసారి పాలకవర్గ సమావేశం జరుగుతుందని అన్నారు.

ప్రెసిడెంట్ అక్కమ్మ మాట్లాడుతూ, ఈ సహకార సంఘంలో ఇప్పటివరకు 538 మంది సభ్యులు ఉన్నారని, వారందరూ ప్రతి నెల పొదుపు చేసుకుంటే బాగుంటుందని, దానిద్వారా సంఘం అభివృద్ధి చెందుతుందని అన్నారు.

కోఆపరేటివ్ సొసైటి కోఆర్డినేటర్ బందెల రమేష్ మాట్లాడుతూ సహకార సంఘంలో సభ్యులుగా చేరిన వేస్ట్‌పిక్కర్లు కొందరు పొదుపులు చేసుకుంటూ తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లిస్తున్నారని తెలియజేశారు. రుణాలకు సంబంధించి బయట వడ్డీ వ్యాపారులు దగ్గర తీసుకున్న అప్పులు తిరిగి కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి వారందరూ కూడా ఈ సహకార సంఘం ద్వారా రుణాలు తీసుకుంటే వారి ఆర్థిక పరిస్థితి బాగుంటుందని తెలియజేశారు. దీనితోపాటు సహకార సంఘం ద్వారా వేస్ట్ పిక్కర్లు జీవనోపాధి మెరుగుపడడం కోసం రిక్షా బండ్లును, బల్ల బండ్లను పంపిణీ చేశామన్నారు. సభ్యుల లావాదేవీలకు సంబంధించి పాస్‌పుస్తకం, ప్రతి సభ్యుడు/సభ్యురాలకు ఇవ్వబడుతుందని, సభ్యుల పొదుపు వివరములు మరియు లోన్లు చెల్లింపులకు చెందిన వివరాలను ఎప్పటికప్పుడు పాస్ పుస్తకములో నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

రెండు జిల్లాల్లో నిర్వహించబడిన వేస్ట్ పిక్కర్ల కోఆపరేటివ్ సొసైటి సర్వసభ్య సమావేశంలో సిటి కోఆర్డినేటర్లు, పాలకవర్గ సభ్యులు, సభ్యత్వం పొందిన సభ్యులు పాల్గొన్నారు. ■

## గుంటూరు నగరం మరియు పరిసర ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి

**మీకు ఉపయోగపడని వస్తువులను ఇవ్వండి.. వేస్ట్ పిక్కర్ల అభివృద్ధికి సహకరించండి**

మీ ఇంట్లోని పనికిరాని కాగితాలు, ప్లాస్టిక్, గాజు మెటల్, ఎలక్ట్రానిక్ వస్తువులు, వస్త్రాలు, ఫర్నిచర్, ఉపకరణాలు, పుస్తకాలు, బొమ్మలు, గృహాలంకరణ వ్యర్థాలను విరాళంగా ఇవ్వండి. మీరిచ్చే విరాళాలు రోడ్డుమీద దొరికే చిత్తు కాగితాలు, ఇతర పనికిరాని వస్తువులు సేకరించటం ద్వారా వేస్ట్ పిక్కర్ల పిల్లల విద్యాభివృద్ధికి తోడ్పడతాయి.

**అందుకోసం కాల్ చేయవలసిన నంబర్లు:**

**728888 3441, 949392 9111 కి కాల్ చేయండి.**

**మేము మీ ఇంటికి వచ్చి మీరిచ్చే వస్తువులను సేకరిస్తాము.**

## ఆటపాటలతో పాటు విజ్ఞానాన్ని పొందాలి

# అసంఘటిత కార్మిక చట్టాలు, పథకాలపై అవగాహన

– సాయి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్








**అసంఘటిత కార్మిక చట్టాలు,** ప్రభుత్వ పథకాలపై డిబిఆర్సి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక **ప్రత్తిపాడు గ్రామం, వడ్డెర పాలెంలో** డిబిఆర్సి సౌజన్యంతో ఇండియా లేబర్‌లైన్ వారి ఆధ్వర్యంలో కార్మిక చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించగా, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సాయి, అసంఘటిత కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికుల కార్డు మరియు ఈ-శ్రమ్ కార్డులు వాటి యొక్క ఉపయోగాలు గురించి వివరించారు.

### పెదపలకలూరు గ్రామంలో..

కార్మికులకు ఏర్పాటు చేసిన ఈ అవగాహన కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సాయి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అసంఘటిత కార్మికుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికుల కార్డు, ఈ-శ్రమ్ కార్డులు అందజేస్తున్నాయన్నారు. ఈ కార్మిక కార్డులు పొందేందుకు 18 సంవత్సరాలు దాటి 60 సంవత్సరాలు లోపు తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ అర్హులేనని తెలిపారు. ఇండియా లేబర్‌లైన్ ప్రతినిధి మాధవ్ మాట్లాడుతూ ఇండియా లేబర్‌లైన్ సంస్థ అసంఘటిత కార్మికుల కోసం ఉచితంగా న్యాయసలహాలను అందించేందుకు టోల్‌ఫ్రీ నంబర్ 1888339020 ఏర్పాటు చేశామని, ఈ నంబర్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు పనిచేస్తుందని ప్రతిఒక్కరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు. ఇండియన్ లేబర్‌లైన్ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు. ■

# కార్మిక చట్టాలపై అవగాహన అవసరం




**అంతర్జాతీయ కార్మికుల దినోత్సవాన్ని** పురస్కరించుకుని డిబిఆర్సి (దళిత బహుజన రిసోర్స్ సెంటర్), ఇండియా లేబర్‌లైన్ ఆధ్వర్యంలో లాడ్జ్ సెంటర్‌లో అసంఘటిత రంగ కార్మికులకు కార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లేబర్‌లైన్ స్టేట్ కోఆర్డినేటర్ మాధవరావు మాట్లాడుతూ కార్మికులు తప్పనిసరిగా కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

కార్మికులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే ఫిర్యాదులు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు సురేష్ తదితరులు పాల్గొన్నారు. ■



జీవితంలో విలువలు నేర్పించేదే నిజమైన విద్య. - డా॥ బి.ఆర్. అంబేద్కర్



లక్కవరం గ్రామంలో భూసార పరీక్షలు నిర్వహిస్తున్న కెవికె శాస్త్రవేత్తలు, పాల్గొన్న రైతులు

# రైతులు భూసార పరీక్షలపై అవగాహన పెంచుకోవాలి



**ప్రకాశం జిల్లా:** భూమి అనేది ఒక మిశ్రమ సమ్మేళనం. దీనిలో ఖనిజ లవణాలు, పోషకాలు ఉంటాయి. ఇవి భూమిలో నిలువ ఉండడం వల్ల భూమిని పోషక కేంద్రంగా భావిస్తారు. ప్రస్తుతం భూమి సారవంతంగా లేకపోవడం (పోషక లోపం) వల్ల రైతులు వేసిన పంటలకు తగిన దిగుబడులు రావడం లేదు. ప్రతి ఒక్క రైతు భూసార పరీక్షలను చేయించుకుని భూమిలోని లోపాలను తెలుసుకున్నప్పుడే పైర్లలో అధిగ దిగుబడిని సాధించవచ్చని మండలం లోని లక్కవరం గ్రామ వ్యవసాయ సహాయకులు కె. వీరాంజనేయులు తెలియజేశారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఎస్సీ రైతులకు భూసార పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ భూసార పరీక్షల ద్వారా నేలలు వాటిలోని సహజంగా ఉన్న పదార్థాలతోపాటు, సేంద్రీయ, రసాయనిక ఎరువులు అందజేసినప్పుడు పంట దిగుబడికి దోహదపడతాయని, తద్వారా రైతులు అధిక దిగుబడి సాధించవచ్చని ఆయన తెలియజేశారు. తదుపరి ఎస్సీ రైతుల పొలాలలో మట్టి నమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలకు పంపడం జరిగిందని ఆయన తెలిపారు.

**ఏలూరు జిల్లాలో ఉపాధి కూలీలతో భేటి:**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేస్తున్న కార్మికులతో వారి సమస్యలు తెలుసుకునేందుకు డిబిఆర్‌సి ఏరియా కో కన్వీనర్ గోసాల ఝాన్సీరాణి మిత్రబృందం పెదపాడు లోని ఉపాధి కూలీలతో శుక్రవారం భేటి అయ్యారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ రంజిత్‌కుమార్ మాట్లాడుతూ ఒక్కొక్కరికీ రోజుకి 400 నుండి 600 వరకు కూలీ వస్తుందని చెప్పారు. ఉపాధి కూలీల సౌకర్యార్థం తగిన నీడ, మజ్జిగ ప్యాకెట్టు, గ్రీష్మతాపం తగ్గేవరకు అందజేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త జాబ్‌కార్డులు అందించాలని, 18 సంవత్సరాలు నిండిన వారిని పథకంలో చేర్చాలన్నారు. ఎండలు అధికంగా ఉన్నందున సాధ్యమైనంతవరకు ఉదయాన్నే కొలతుల నిర్వహించాలని కోరారు. తగిన వేతనం అందించాలన్నారు. ■




# విద్యా చైతన్య ప్రచారోద్యమం

**దేశంలో** బడిఈడు పిల్లలందరికీ మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వాలు ఏటా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ప్రతి విద్యార్థి ఖచ్చితంగా బడిలోనే ఉండాలని ప్రతి ఎస్సీ, ఎస్టీ విద్యార్థి రాజ్యాంగం కల్పించిన హక్కును పొందాల నే లక్ష్యంతో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర వ్యాప్తంగా దళిత ఆదివాసీ ప్రాంతాల్లో విద్యాచైతన్య ప్రచారోద్యమాన్ని నిర్వహిస్తూ, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను కూడా ఈ కార్యక్రమాలలో భాగస్వాములను చేస్తూ, మే 20, 2024 నుండి మే 30, 2024 వరకు పది రోజులపాటు డిబిఆర్‌సి విద్యా చైతన్య ప్రచారోద్యమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం చిన్నారులకు తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతను తెలియజేయడం. ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ, సామూహిక అక్ష్యరాభ్యాసం, బాలికా విద్య ప్రాముఖ్యతను తెలియజేస్తూ చదువుకు దూరమైన పిల్లలను పాఠశాలలకు తీసుకురావడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని తలపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రత్యేకతను వివరిస్తూ ఇంటిటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని జిల్లా విద్యాశాఖ అధికారులను, గ్రామ / వార్డు సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు మొదలైనవారు ఈ కార్యక్రమంలో పాల్గొని బడిఈడు పిల్లల్ని, వారి తల్లిదండ్రులను ప్రత్యక్షంగా కలుసుకొని, చదువు యొక్క ఆవశ్యకత గురించి వివరించారు.

### సత్తెనపల్లి, పల్నాడు జిల్లా:

బడి బయట వున్న పిల్లలను అందరిని బడిలో చేర్పించాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ పల్నాడు, గుంటూరు జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. శుక్రవారం గోరంట్ల గ్రామంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సేవే ప్రాణం..సేవే జీవితం సర్వీస్






దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి. - డా॥ బి. ఆర్. అంబేద్కర్




సొసైటి వ్యవస్థాపక అధ్యక్షులు నందిగామ నాగేశ్వరరావు అధ్యక్షతన విద్యాచైతన్య ప్రచారోద్యమ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిన్నప్ప పాల్గొని మాట్లాడుతూ సమాజంలో గౌరవం రావాలంటే ప్రతి ఒక్క పిల్లవాడు బడికి వెళ్ళి చదువుకోవడం వల్ల గౌరవంగా ఉంటారని అదే సమయంలో చదువుకోవడం వల్ల పరిశుభ్రత, ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత అన్ని కూడా తెలుసుకోవడం జరుగుతుందని, ఆ దిశగా విద్యని అభ్యసించడం ద్వారా అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని, ప్రతి ఒక్కరూ తమ పిల్లలను పాఠశాలలకు పంపించాలని అన్నారు. గోరంట్ల స్కూల్ విద్యాకమిటి ఛైర్మన్ నందిగామ కనకయ్య, నందిగామ మస్తాన్‌రావు, నందిగామ దేవదాసు, విక్టరు, సాయిబాబు, మరియబాబు, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొని విద్యా చైతన్య ప్రచారోద్యమాన్ని విజయవంతం చేశారు.

సత్తెనపల్లి మండలం: దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సత్తెనపల్లి మండలం నందిగామ ఎస్సీ కాలనీలో అంగన్వాడీ టీచర్స్ సుజాత మరియు వాణి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.

**ఏలూరు జిల్లా, పెదపాడులో:**

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కోఆర్డినేటర్ గోసాల ఝాన్సీరాణి ఆధ్వర్యంలో పెదపాడు, ఏపూరు, ధర్మాజీగూడెం గ్రామాల్లో విద్యాచైతన్య ప్రచారోద్యమం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీరాణి మాట్లాడుతూ విద్యను ప్రోత్సహించాలని, తల్లిదండ్రులు పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టి విద్యార్థులకు ప్రభుత్వం అందించే సౌకర్యాలు, రాయితీలు




వినియోగించుకుని విద్యా ప్రమాణాలు పెంపొందించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు విద్య అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రతినిధులు భాగ్యలక్ష్మి, మీరా లతోపాటు ఆయా గ్రామాల ప్రజాలు విద్యార్థులు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా, తెనాలి:**

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్‌సి) ఆధ్వర్యంలో స్థానిక యడ్లలింగయ్య కాలనీ, నందులపేట, రూరల్ మండలం కొలకలూరు, కఠెవరం ప్రాంతాల్లో విద్యా చైతన్య ప్రచారోద్యమాన్ని నిర్వహించారు. డిబిఆర్‌సి కమ్యూనిటీ మొబిలైజర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బడి వయసు కలిగిన చిన్నారులు అందరికీ తప్పనిసరిగా అందరినీ బడికి పంపి చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. చదువుతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తెనాలి రూరల్: బడిఈడు ఉన్న పిల్లలందరూ చదువరకోవాలని వారి కోసం ప్రభుత్వం అనేక విధాలుగా కృషి చేస్తుందని గురుకుల స్కూల్ హెచ్ఎం విజయకుమార్ అన్నారు. బుధవారం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో పట్టణంలోని చంద్రబాబునాయుడు కాలనీలో గురుకుల బాలికల హాస్టల్‌కు ఇద్దరు కాగితాలు ఏరుకునే కటుంబాల వారి పిల్లలను విజయకుమార్ సహకారంతో రెసిడెన్షియల్ స్కూల్‌లో జాయిన్ చేశారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ బడిఈడు ఉన్న పిల్లలతో వెట్టిచాకిరీ చేయించడం చట్టరీత్యా నేరమని, తల్లిదండ్రులకు

**జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన విద్యా చైతన్య కార్యక్రమాల వివరాలు**

| వ. సంఖ్య | జిల్లా పేరు | మండలాల సంఖ్య | కార్యక్రమాలు నిర్వహించిన గ్రామాల / ప్రాంతాల సంఖ్య | పాల్గొన్న పిల్లలు / విద్యార్థుల సంఖ్య | కార్యక్రమాల ద్వారాపాఠశాలల్లో ప్రవేశం పొందిన విద్యార్థుల సంఖ్య |
|---|---|---|---|---|---|
| 1 | ప్రకాశం | 5 | 20 | 210 | 55 |
| 2 | పల్నాడు | 8 | 21 | 300 | 70 |
| 3 | గుంటూరు | 7 | 23 | 320 | 72 |
| 4 | ఏలూరు | 7 | 20 | 231 | 60 |
| 5 | బాపట్ల | 2 | 12 | 150 | 24 |
| 6 | ఎన్టీఆర్ | 5 | 9 | 190 | 31 |
| 7 | విశాఖపట్నం (అర్బన్) | 1 | 8 | 174 | 25 |
| మొత్తం | | **35** | **113** | **1575** | **337** |

పోషించే స్థోమత లేకున్నా ప్రభుత్వం వారికి అన్ని సౌకర్యాలు కల్పించి విద్యావంతులుగా తీర్చిదిద్దుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని కోరారు. కార్యక్రమంలో డీబీఆర్సి ట్రైనింగ్ కో–ఆర్డినేటర్ హేమలత, గుంటూరు డివిజన్ కో–ఆర్డినేటర్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.


తెనాలి

**బాపట్ల జిల్లా, చీరాలా:** దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్సి) ఆధ్వర్యంలో బాపట్ల రాజీవ్‌గాంధీ కాలనీ మరియు మాదాల నారాయణస్వామి కాలనీలో బాపట్ల సిటీ కోఆర్డినేటర్ ఎన్. శ్రీలత అధ్యక్షతన విద్యా చైతన్య ప్రచార ఉద్యమ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సమాజంలో గౌరవం రావాలంటే ప్రతి ఒక్క పిల్లవాడు బడికి వెళ్లి చదువుకోవడం వల్ల సమాజంలో గౌరవాన్ని పొందుతారని, సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. అలాగే బడికి వెళ్ళిన ప్రతి విద్యార్థికి ప్రభుత్వం అందించు అమ్మ ఒడి, విద్యాకానుక వంటి పథకాలు పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కవిత, అంజమ్మ, భవాని, వెంకటేశ్వరమ్మ, తిరుపతమ్మ, జ్ఞానేశ్వరి పాల్గొనడం జరిగింది.

బడి బయట ఉన్న పిల్లలను అందరిని బడిలో చేర్పించాలని అక్కయ్యపాలెం సచివాలయ వెల్ఫేర్ సెక్రటరి పి. సురేష్ తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో చీరాల ఇంజనీరింగ్ కాలేజి సమీపంలో గల జంగిలి కోటేశ్వరరావు కాలనీలో డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్ భగవాన్‌దాస్ అధ్యక్షతన విద్యా చైతన్య ప్రచారోద్యమ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెల్ఫేర్ సెక్రటరి పి. సురేష్ పాల్గొని మాట్లాడుతూ సమాజంలో గౌరవం రావాలంటే ప్రతి ఒక్క పిల్లవాడు బడికి వెళ్ళి చదువుకోవడం వల్ల గౌరవంగా ఉంటారని అదే సమయంలో చదువుకోవడం వల్ల పరిశుభ్రత, ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత అన్ని కూడా తెలుసుకోవడం జరుగుతుందని, ఆ దిశగా విద్యను అభ్యసించడం వల్ల అందరికి సమాన అవకాశాలు ఉంటాయని, ఈ క్రమంలో గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి ప్రభుత్వం నుండి వస్తున్న అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, విద్యా కానుక ద్వారా ఉన్నటువంటి అవకాశాలను పొందుతారని, అదేవిధంగా మంచి చదువులు చదువుకొని ఉద్యోగ అవకాశాలను పొందడానికి కూడా వీలవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు సుందరమ్మ, వెంకన్న, ఓఎల్సీ టీచర్ లీలప్రసాద్, గ్రామంలోని పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ■


నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు జనంకోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు. - డా॥ బి. ఆర్. అంబేద్కర్





దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కేంద్ర కార్యాలయంలో డిబిఆర్‌సి క్షేత్రస్థాయి టీం సభ్యులకు రిపోర్ట్ రైటింగ్‌పై శిక్షణ ఇస్తున్న సీనియర్ పాత్రికేయులు కోలా హరిబాబు





మానసిక స్థితిగుతులు, దృఢత్వంపై శిక్షణిస్తున్న ప్రొఫెసర్ నూతలపాటి అరవింద్

# డి బి ఆర్‌సి నూతన భవన ప్రారంభోత్సవ చిత్రమాలిక


































**డా. పి. ముత్యం**
మాజీ ప్రిన్సిపల్, ఎ.సి. కాలేజి



**శ్రీమతి డా. శారదాదేవి**
అధ్యక్షులు, స్వార్డ్



**శ్రీ వై.ఎల్. జయరాజ్**
సి.ఇ.ఒ., ఎలర్ట్



**శ్రీ జె. చిత్తరంజన్**
అధ్యక్షులు, డిఆర్‌సి

### దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త

# అంబేడ్కర్ జయంతి వేడుకలు




**రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్. అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలను గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, ఏలూరు, ఎన్టీఆర్ మరియు విశాఖపట్నం జిల్లాల్లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అన్ని జిల్లా కేంద్రాలతోపాటు మండల కేంద్రాలు, గ్రామాల్లో సైతం ఆయన విగ్రహాలు, చిత్రపటాల వద్ద డిబిఆర్‌సి సిబ్బంది ఘన నివాళులు అర్పించారు.**



డిబిఆర్‌సి డైరక్టర్ అల్లడి దేవకుమార్ డిబిఆర్‌సి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ, ప్రతి దళిత ఆదివాసీల సామాజిక ఆర్థిక అభివృద్ధి కొరకు అంబేడ్కర్ పోరాడారని, ఆయన ఆశయాలను కొనసాగించడానికి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ చివరి వరకు ప్రయత్నం చేస్తుందని, అందుకు కలసి వచ్చే ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకు సాగుతామని తెలిపారు. సమాజం లోని అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అంబేడ్కర్ చేసిన కృషి మరవలేనిదన్నారు. ఆయన రాజ్యాంగం ద్వారా సమాజం లోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్‌సి రాష్ట్ర సిబ్బంది పాల్గొన్నారు.

ఏలూరు జిల్లా ప్రతినిధి ఎస్. జ్యోతి ఏలూరులో నిర్వహించిన సమావేశంలో పాల్గొని అంబేడ్కర్ ప్రతి మహిళా గౌరవంగా బ్రతకాలని, అందుకు రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులు కల్పించారని, ప్రతి మహిళా అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకొని, ఆయన ఆశయాల కోసం పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు జి. ఝాన్సి, బి. సురేష్ పాల్గొన్నారు. అనంతరం జిల్లాలో నిర్వహిస్తున్న అవుట్‌డోర్ లెర్నింగ్ సెంటర్లలోని పిల్లలకు మిఠాయిలు పంచి అంబేడ్కర్ గురించి తెలిపారు.

ఎన్టీఆర్ జిల్లాలో నిర్వహించిన సమావేశంలో ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల కోఆర్డినేటర్ పి. రమాదేవి పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించి, ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ ఆశయాల కోసం పని చెయ్యాలని, ప్రతి అడుగూ అంబేడ్కర్ ఆశయాలను సాధించే లక్ష్యం కొరకు ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు మల్లేశ్వరి, వెంకట్రావు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లాలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో డిబిఆర్‌సి రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప పాల్గొని మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీల హక్కుల కొరకు పోరాడిన మహానుభావుడు అంబేడ్కర్ అని, సమజంలో ప్రతి పేద వర్గాల కొరకు పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్‌సి సభ్యులు ఎమ్.వి. రమణ, జి. కోటిరత్నం, సాంబయ్య మరియు స్థానిక కుల సంఘాల, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

ప్రకాశం జిల్లాలో డిబిఆర్‌సి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు. ప్రకాశం, బాపట్ల జిల్లల రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ, దేశంలో అత్యంత పేదరికంలో బ్రతుకుతున్న ఎస్సీ, ఎస్టీలకు ఉన్నత జీవితం ప్రసాదించిన అంబేడ్కర్‌ను ప్రతి ఒక్క దళిత ఆదివాసీ ప్రజలు గుర్తుంచుకోవాలని, ఆయన అందించిన ఫలాలను పొంది సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిబిఆర్‌సి సభ్యులు, జి. నాగమణి, జి. వెంకట్రావు, జి. కోటేశ్వరరావు పాల్గొన్నారు.

బాప్ల జిల్లాలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్లు భగవాన్‌దాస్, శ్రీలత పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ■



వినయం, శీలం లేని విద్యావంతుడు మృగం కంటే ప్రమాదకరం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్





# సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాలు

**దేశంలో అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనకు మహాత్మా జ్యోతిరావు పూలే కృషి ఎనలేనిదని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ డైరక్టర్ అల్లడి దేవకుమార్ పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా డిబిఆర్‌సి రాష్ట్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేవకుమార్ మాట్లాడుతూ ఆయన బలహీవర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను అంబేద్కర్ కొనసాగించినట్లు డిబిఆర్‌సి కూడా ఆ దిశగా పయనిస్తుందని అందుకు తమతో కలిసివచ్చే వారితో ముందుకు వెళుతుందని అన్నారు.**

ఈ కార్యక్రమంలో డిబిఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

### ఏలూరు:

తొలి సామాజిక విప్లవకారుడైన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని అన్ని గ్రామాల్లో నిర్వహించాలని డిబిఆర్‌సి జిల్లా ప్రతినిధులు ఎస్. జ్యోతి, జి. ఝాన్సీ, బి. సురేష్ కోరారు. ఏలూరు అంకన్నగూడెం మరియు కబాడీపాలెం లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో పూలే జయంతి కార్యక్రమం నిర్వహించగా స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### పల్నాడు:

మమాత్మా జ్యోతచిరావు పూలే జయంతి వేడుకలను పల్నాడు జిల్లాలో డిబిఆర్‌సి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రీజనల్ కోఆర్డినేటర్ చిన్నప్ప, ఏరియా కోఆర్డినేటర్ ఎమ్.వి. రమణ, జి. కోటిరత్నం పాల్గొని నిర్వహించగా స్థానిక సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

### బాపట్ల:

వెనుకబడిన కులాల ఆరాధ్య దైవం జ్యోఇబా పూలే. ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని డిబిఆర్‌సి కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు పేర్కొన్నారు. పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్లు శ్రీలత, భగవాన్‌దాస్ పాల్గొనగా, వివిధ సంఘాల విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పూలే జయంతి కార్యక్రమం డిబిఆర్‌సి ఆధ్వర్యంలో ఎన్టీఆర్, గుంటూరు, ప్రకాశం మరియు విశాఖపట్నం జిల్లాలలో అవుట్‌డోర్ లెర్నింగ్ సెంటర్లలో పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. ■



డిబిఆర్‌సి కేంద్ర కార్యాలయంలో ఓటరు చైతన్య కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న డైరక్టర్ దేవకుమార్ మరియు టీమ్ సభ్యులు

# దళిత బహుజనులు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- అల్లడి దేవకుమార్

**18వ లోక్‌సభ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలనే లక్ష్యంతో డిబిఆర్‌సి రాష్ట్ర వ్యాప్తంగా ఓటరు చైతన్య ప్రచారోద్యమం నిర్వహించింది. ప్రజాస్వామ్యంలో ఓటుకు చాలా ముఖ్యపాత్ర ఉందని, ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని, డిబి ఆర్‌సి డైరక్టర్ అల్లడి దేవకుమార్ అన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కేంద్ర కార్యాలయం, గుంటూరులో ఓటరు చైతన్య ప్రచారోద్యమం కార్యక్రమాన్ని ఆవిష్కరిస్తూ, డా॥ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కులు ప్రతి ఒక్కరూ పొందాలంటే అందుకు ప్రతిఒక్కరూ తమకు కేటాయించిన ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు.**

**గుంటూరు:** దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఓటర్ చైతన్య ప్రచారోద్యమంలో భాగంగా ఓబుల్‌నాయుడు పాలెం, డంపింగ్ యార్డు మరియు అంబేద్కర్ కాలనీలో ఉన్న వేస్ట్ పిక్కర్స్‌కి స్వేచ్ఛగా ఓటు వేద్దాం, సమర్ధులను ఎన్నుకుందాం, మన ఓటు ప్రాథమిక హక్కు. ఓటు వేయడం మన కనీస బాధ్యత అని దళజత బహుజన రిసోర్స్ సెంటర్, గుంటూరు జిల్లా రూరల్ ఏరియా కోఆర్డినేటర్ వద్దే రవితేజ అన్నారు. ముఖ్య అతిథులుగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఉమ్మడి గుంటూరు జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా భారత దేశాన్ని ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా రూపొందించారని, ప్రజాస్వామ్య పునాది ఎన్నికల ం. ఎన్నికలకు ఆధారం ఓట్లు. ఈ ప్రపంచంలో ఒక మనిషికి ఒకే ఓటు–ఒకే విలువ అనే సూత్రంతో దేశంలోని ప్రతి ఒక్కరికీ సమానంగా రాజకీయ హక్కులు కల్పించడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎన్నుకోవడంలో ప్రజలందరిని ప్రత్యక్ష భాగస్వాములను చేశారు. భారతదేశ పౌరుడనైన నేను రాజ్యాంగంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్యయ సంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతానని, మతం, జాతి, ప్రాంతం, కులం, వర్గం, భాష లేదా ఎన్ని ఒత్తిళ్లకు తలొగ్గకుండా మద్యానికి, ధన ప్రభావానికి లోనుకాకుండా రాబోవు ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తానని వేస్ట్ పిక్కర్స్ ద్వారా చిన్నప్ప ప్రతిజ్ఞ చేయించగా, జిల్లాలోని డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్ నిర్మల, సిటీ కోఆర్డినేటర్ రవితేజలు వారి ప్రాంతాల్లో ఓటరు చైతన్య కార్యక్రమాలను నిర్వహించారు.

**ప్రకాశం జిల్లా:** భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించిన రాజ్యాంగంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకుని కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నుకోవడంలో ప్రజలందరికీ ప్రత్యక్షంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ముండ్లమూరు సబ్‌ఇన్స్పెక్టర్ వి. ఆంజనేయులు తెలియజేశారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో రూపొందించిన ఓటరు చైతన్య ప్రచారోద్యమం కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఓటర్లను ఓటు వేయకుండా అడ్డుకున్నవారిని లేదా ఫలానా గుర్తుకు ఓటు వేయాలని బెదిరించిన, ఓటు చూపించి వేయాలని భయపెట్టినా తగిన శిక్షకు గురవుతారని ఆయన తెలియజేశారు. డిబిఆర్‌సి రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో స్వేచ్ఛగా ఓటు వేసి సమర్ధులైన అభ్యర్థులను ఎన్నుకోవలసిన కర్తవ్యం మనపై ఎంతైనా ఉంది. ఓటు హక్కువినియోగించుకోవడంలో ప్రలోభాలు, అవమానాలు, బెదిరింపులకు గురైతే ఫిర్యాదు చేసుకోవచ్చని ఆయన తెలియజేశారు. తదుపరి ఈదర భీమవరం ముండ్లమూరు గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ ఓటర్లకు



పల్నాడు జిల్లా ముప్పాళ్ళలో ఉపాధిహామీ కూలీలకు ఓటుహక్కుపై ప్రచారం



నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు జనంకోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

### వివిధ జిల్లాల్లో నిర్వహించిన కార్యక్రమాల వివరాల పట్టిక

| వ. సంఖ్య | జిల్లా పేరు | మండలాల సంఖ్య | నిర్వహించిన కార్యక్రమాల సంఖ్య | కార్యక్రమాల్లో పాల్గొన్నవారు | కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ అధికారులు | ఓటరు కార్డు కోసం అప్లై చేసినవారు | ఓటరు కార్డులు పొందినవారు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | ప్రకాశం | 5 | 24 | 1560 | 85 | 46 | 40 |
| 2 | పల్నాడు | 7 | 24 | 2698 | 174 | 421 | 328 |
| 3 | గుంటూరు | 7 | 31 | 1525 | 51 | 348 | 348 |
| 4 | ఏలూరు | 6 | 15 | 1756 | 35 | 133 | 128 |
| 5 | బాపట్ల | 6 | 19 | 760 | 32 | 108 | 105 |
| 6 | ఎన్టీఆర్ | 5 | 13 | 520 | 20 | 175 | 162 |
| మొత్తం | 6 | 36 | 126 | 8819 | 397 | 1231 | 1111 |

అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్లు గోపనబోయిన వెంకట్రావు, కోఆర్డినేటర్ నాగమణి, సిటీ కోఆర్డినేటర్, జి. కోటేశ్వరరావులు దర్శి, ముండ్లమూరు ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించారు.

**ఏలూరు:** దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ కోఆర్డినేటర్ గోసాల ఝాన్సీరాణి ఆధ్వర్యంలో వట్లూరు లోని డిడియుజిహెచ్‌వై స్కిల్ కాలేజీ వద్ద శిక్షణ పొందుతున్న యువతకు ఓటు హక్కు వినియోగంపై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ప్రచురించిన బ్రోచర్లను యువత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఝాన్సీరాణి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కును ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని చెప్పారు. డా.బి.ఆర్. అంబేద్కర్ అందరికీ సమానత్వం ఉండాలనే లక్ష్యంతో ఒకరికి ఒకే ఓటు అనే విధానాన్ని అమల్లోకి తెచ్చారన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కూడా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని, ఇష్టమైన అభ్యర్థికి..మంచి భవిష్యత్తు కోసం ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణా అధ్యాపకుల ం శ్రీరామ్, స్కిల్ కాలేజీ సిబ్బంది, శిక్షణ పొందుతున్న యువత పాల్గొన్నారు. జిల్లా ప్రతినిధి ఎస్. జ్యోతి, సిటీ కోఆర్డినేటర్ బి. సురేష్‌లు వివిధ ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించారు.

**బాపట్ల:** దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఓటు ప్రచార ఉద్యమాన్ని బాపట్లలో, మాదాల నారాయణస్వామి కాలనీ, దేవుడు మాన్యం మరియు రాజీవ్‌గాంధీ కాలనీలో బాపట్ల సిటీ కో–ఆర్డినేటర్ శ్రీలత నిర్వహించారు. విభిన్న ప్రదేశాలలో నివసించే వారికి ఓటు హక్కుపై అవగాహన కల్పించడం జరిగింది. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, ఇందుకు డా॥ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగమే కారణమని ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికలే పునాదులని విభిన్న భాషలు, మతాలు, కులాలు, సంస్కృతులతో కూడిన సమాజంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు, రాజకీయ మానవత్వ సాధనకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పునాది వేశారని, అంతటి విలువ గల ఓటు హక్కును అందరూ సద్వినియోగం చేసుకోవాలని, అలాగే ఓటు వేసేటప్పుడు తమ ఆధార్ కార్డుకానీ లేక ఓటు కార్డును గానీ తమ వెంట తీసుకువెళ్ళాలని తెలియజేశారు.

**తెనాలి:** దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్య ప్రచారోద్యమాన్ని తెనాలి లోని పలు మురికి వాడల్లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజరైన తెనాలి సిటీ కో–ఆర్డినేటర్ బి. రాజశేఖర్, ఆయా ప్రదేశాల్లో నివసించేవారికి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, ఇందుకు డా॥ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగమే కారణమని చెప్పారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది ఎన్నికలని గుర్తుచేశారు. విభిన్న భాషలు, మతాలు, కులాలు, సంస్కృతులతో కూడిన సమాజంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించి రాజకీయ సమానత్వ సాధనకు డా॥ బి.ఆర్. అంబేద్కర్ పునాది వేశారని చెప్పారు. ఓటు హక్కుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎన్నుకోవడంలో ప్రజలందరిని ప్రత్యక్షంగా భాగస్వాములను చేశారని చెప్పారు. అంతటి కీలకమైన ఓటును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని చెప్పారు. కో–ఆర్డినేటర్ బి. రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నచ్చిన వ్యక్తికి ఓటు వేయాలన్నారు. ఓటు వేసేటప్పుడు ఆధార్ కార్డు లేదా ఓటర్ కార్డు వెంట తీసుకువెళ్ళాలని సూచించారు. ఓటు ఆవశ్యకతతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ బుజ్జిబాబు, తెనాలి దేవదాసు, సంఘ పెద్దలు పాల్గొనగా, ఏరియా కోఆర్డినేటర్ భగవాన్‌దాస్ జిల్లా లోని వేస్ట్ పిక్కర్లు మరియు సంచార జాతులు నివసించే ప్రాంతాలలో కార్యక్రమాలు నిర్వహించారు. ■

# సుస్థిర, వ్యవసాయ పద్ధతిలో పెరటి తోటలను పెంచుకోవాలి

- ఎం. శివ,
శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం, దర్శి

సుస్థిర వ్యవసాయ పద్ధతుల ద్వారా పెరటి తోటల ం పెంచుకోవడం ద్వారా కూరగాయలు, ఆకుకూరల ం, విత్తనాలును తమ పెరట్లో వేసుకుని రసాయనిక ఎరువులు, పురుగు మందులు ప్రమేయం లేకుండా సేంద్రీయ పద్ధతులతో పండించిన ఆరగ్యకరమైన కూరగాయలు, ఆకుకూరలు ఆహారంగా తీసుకోవాలని దర్శి కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యానపంటల శాస్త్రవేత్త డా॥ ఎం. శివ తెలియజేశారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కోఆర్డినేటర్ గోపనబోయిన వెంకట్రావు అధ్యక్షతన ప్రకాశం జిల్లా, ముండ్లమూరు మండలం, ఈదర గ్రామంలో 30 ఎస్సీ కుటుంబాలకు పెరటి తోట విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మట్లాడారు. కెవికెహోమ్ విజ్ఞాన శాస్త్రవేత్త టి. మానస మాట్లాడుతూ చిరుధాన్యాల వాడకం ద్వారా మహిళల ం సాధికారత మరియు పెరటి తోట పెంపకంపై అవగాహన పెంచుకొని దీర్ఘకాలికంగా మహిళలు ఆరోగ్య సమస్యలపై శాశ్వతమైన విముక్తి పొందడానికి కూరగాయలు ఎంతో ఉపయోకరంగా ఉంటాయని, ఆమె తెలియజేశారు. ముండ్లమూరు మండల వ్యవసాయ అధికారి ఎస్.కె. ఫారుక్ మాట్లాడుతూ రసాయనిక ఎరువులు పురుగుమందులను నిషేధించి సుస్థిర వ్యవసాయ పద్ధతులు పాటించాలని పురుగు మందులు వాడకుండా పండించిన కూరగాయలు వినియోగించుకోవాలని ఆయన తెలియజేశారు. డిబిఆర్‌సి రీజన్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ సుస్థిర వ్యవసాయ పద్ధతులలో పంటల ం పండించుకుని ఆరోగ్యంగా జీవించాలని అన్నారు. కార్యక్రమానంతరం ఉద్యానపంట సాగు విధానంపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రైతులు సాగుచేస్తున్న ఉద్యాన పంటల్లో ప్రధానంగా మిరప పంటలో వచ్చే తెగుళ్ళకు సంబంధించి రైతులు పలు సందేహాలకు సమాధానాలను శాస్త్రవేత్తలను ద్వారా తెలుసుకున్నారు.



దర్శి, కెవికె లో మహిళా రైతులకు పెరటి తోట విత్తనాల పంపిణీ

ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ఐ.సి.ఆర్.సి. నల్లబోతు హనుమంతరావు, ఈదర గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం. త్యాగరాజు, గ్రామ డిబిఆర్‌సి ప్రతినిధులు కాల్వ సువర్ణ, పగిడిపల్లి పాపారావు, సింగయ్య, గుర్రాలు నాగమల్లి, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి సాగు పంట పరిశీలన

మండలంలో పెద్దకూరపాడు యూనిట్‌లోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో పీఎండీఎస్ పంటను ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజక్ట్ మేనేజర్ అమలకుమారి బుధవారం పరిశీలించారు. డీపీఎం మాట్లాడుతూ ఈ పంట 45 రోజుల తర్వాత పశుగ్రాసంగా ఉపయోగించవచ్చన్నారు. ఆ తర్వాత భూమిలో కలియదున్నుకోవచ్చన్నారు. పీఎండీఎస్ పచ్చిరొట్ట విత్తనాలు వేసుకోవడం ద్వారా భూమి సారవంతం అవుతుందని, తర్వాత పంటలు ఆరోగ్యంగా ఉంటాయని పేర్కొన్నారు. ఆరు పత్తి సాళ్లకు ఒక సాలు కంది పెట్టుకోవాలని, పంటకు రక్షణ కవచంలా చుట్టూ బోర్డర్ క్రాప్‌గా మూడు వరసలు జొన్న, సజ్జ వంటివి వేసుకోవాలన్నారు. పత్తిలో సాళ్ల మధ్యలో సజ్జ, గోరుచిక్కుడు, బెండ, మినుము, అలసందలు రెండు వరసలు పెట్టుకోవాలని సూచించారు. అంతేకాకుండా పత్తి మొక్కల మధ్యలో ఆకు కూరుల కూడా సాగుచేయవచ్చని చెప్పారు. ఇలా అంతర పంటలు వేసుకోవడం వల్ల జీవ వైవిధ్యం ఏర్పడి భూసారం మెరుగుపడి రసాయన ఎరువుల అవసరం ఉండదన్నారు. పెద్దకూరపాడు మండల వ్యవసాయ అధికారి శాంతి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పెద్దకూరపాడు యూనిట్ ఇన్‌చార్జి అమూల్య, రైతులు పాల్గొన్నారు.

## పశుగ్రాసాల సాగు పై యాజమాన్య పద్ధతులు పాటించాలి

- వి. ప్రతాప్‌రెడ్డి, పశు వైద్యాధికారి

పశువులకు మేతగా ఉపయోగించే పంటలను పశుగ్రాసాలుగా చెప్పవచ్చు. వీటిని మనం పొలాల్లో సాగు చేయడమే కాకుండా, అడవి జాతికి చెందిన మొక్కలను కూడా పశుగ్రాసాలుగా వాడుతూ ఉంటాము. పశువులకు మేతగా ఉపయోగించే పంటలలో ధాన్యపు జాతి, గడ్డి జాతి మరియు పప్పు జాతి పంటలు ముఖ్యమైనవని తాళ్లూరు మండల పశువైద్యాధికారి వి. ప్రతాప్‌రెడ్డి తెలియజేశారు. తాళ్లూరు మండలం దారంవారిపాలెం గ్రామంలోని రైతు భరోసా కేంద్రం నందు


దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ రైతులకు వ్యవసాయ అభివృద్ధి పథకాలపై అవగాహన ఇచ్చి. కృషి విజ్ఞాన కేంద్రం వారి సహకారంతో పశుపోషకులకు పశుగ్రాసం కొరకు గడ్డి విత్తనాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మంచి పశు గ్రాసాలను అధిక ఉత్పత్తితో పండించాలంటే వాటి యొక్క ముఖ్యమైన రకాలతోపాటు పండించే పరిస్థితులు, యాజమాన్య పద్ధతులు తెలుసుకోవాలని ఆయన పశుపోషకులకు తెలియజేశారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఉన్న పశుపోషకులు వారి పశువులకు ఆయా వాతావరణానికి, పరిస్థితులకు అనుకూలమైన పంటలను సాగుచేయాలి. తద్వారా అధిక పాల దిగుబడి రావటానికి పశుగ్రాసం కొరకు ఈ గడ్డి విత్తనాలు ఉపయోగపడతాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వెటర్నరీ అసిస్టెంట్ సి. హెచ్. బ్రహ్మయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు. తదుపరి పశుపోషకులకు విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. ■



## నూతన బాలల విజ్ఞాన కేంద్రాలు స్థాపించిన డిబిఆర్‌సి

**దళిత బహుజన సమూహాలకు విద్య చాలా ప్రాముఖ్యమని కానీ, నేటికీ చాలామంది విద్యకు దూరంగా పనులకు దగ్గరగా జీవిస్తున్నారని అలాంటి వారిని గుర్తించి విద్యను అందించాలనే లక్ష్యంతో డిబిఆర్‌సి గతంలో 50 బాలల విజ్ఞాన కేంద్రాల ను స్థాపించగా, కొత్తగా మరో 10 కేంద్రాలను స్థాపించించి.**



రాజుపాలెంలో నూతనంగా ఏర్పాటుచేసిన బాలల విజ్ఞాన కేంద్రం

**చెత్త ఏరుకునే కుటుంబాలు, ఎల ుకలు, చేపలు పట్టేవారు, రోజువారీ పనులు చేసేవారు, మురికి వాడల్లో, రైల్వే ట్రాక్‌లు, ఎత్తైన కొండ ప్రాంతాలు, చెరువుగట్ల మీద, శ్మశాన ప్రాంతాలలో నివసించేవారి కుటుంబాలకు చెందిన బడి ముఖం చూడని, బడి మానేసి, లేదా చదువు మధ్యలోనే ఆపేసిన వారిని గుర్తించి తిరిగి బడిలో చేర్పించి, విద్య అందించడం ద్వారా వీరి భవిష్యత్తుకు బాటలు వేయడానికి డిబిఆర్‌సి కృషి చేస్తోంది.**

సామాజికంగా, ఆర్థికంగా వీరు అట్టడుగు స్థాయిలో ఉండడం వలన వీరి పిల్లలు చదువుకోవడానికి అవకాశాలు అత్యల్పం. దీనివలన వీరికి కనీస ప్రాథమిక విద్య అందటంలేదు.

ఇటువంటి ప్రాంతాలను గుర్తించిన డిబిఆర్‌సి బాలలను బడిబాట పట్టించడానికి **పల్నాడు జిల్లా నకిరేకల్లు, కోటప్పకొండ, ప్రకాశం జిల్లా దర్శి, విజయవాడ లోని ఇబ్రహీంపట్నం, చెరువుమాధవరం, చీరాల లోని జంగిలి కోటేశ్వర కాలనీ, బాపట్ల లోని రాజీవ్‌గాంధీ కాలనీ, గుంటూరు లోని ప్రత్తిపాడు, పెదపలకలూరు, ఏలూరు లోని బి. సింగవరం** ప్రాంతాలలో నూతన బాలల విజ్ఞాన కేంద్రాలను ప్రారంభించారు. రోజులో రెండు గంటల చొప్పున, వారంలో ఆరు రోజుల పాటు ఈ సెంటర్స్‌ని నిర్వహిస్తున్నారు. ఈ విజ్ఞాన కేంద్రాలలో లో పిల్లలకు చదువు భారం కాకుండా, ఒక పనిలా కాకుండా ఉల్లాసకరమైన మరియు ఆనందకరమైన వాతావరణంలో చదువు నేర్చుకోవడం వల్ల వీరు పని మానేసి బడి బాట పట్టడానికి ముందుకువస్తారని డిబిఆర్‌సి ఈ బాలల విజ్ఞాన కేంద్రాలను ప్రారంభించింది. ■

# వేస్ట్ పిక్కర్లు మరియు సంచార జాతులకు ఆరోగ్యం, వైద్యం, విద్యపై అవగాహనా కార్యక్రమాలు

**గ్రామ, పట్టణ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, పరిసరాల పరిశుభ్రత మరియు ఆరోగ్యంపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి వుండాలనే లక్ష్యంతో డిబిఆర్‌సి డైరక్టర్ అల్లడి దేవకుమార్ రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో తమ సంస్థ ప్రతినిధుల ద్వారా అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.**

బాపట్ల జిల్లా చీరాలలో వేస్ట్ పిక్కర్లు మరియు సంచార జాతులకు ఆరోగ్యం మరియు పరిశుభ్రతపై ఏరియా కోఆర్డినేటర్ భగవాన్‌దాస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా మెడికల్ ఆఫీసర్ డా॥ శిరీష ముఖ్య అతిధిగా పాల్గొని సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితులలో ప్రభుత్వం కల్పించే ఆరోగ్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. మలేరియా వ్యాధి గురించి డా॥ శేషుబాబు గారు ప్రసంగిస్తూ ఇంటిపక్కన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండేలాగా కాకుండా చుట్టుపక్కల పొడిగా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నప్పుడు దోమలు, కీటకాలు దరిచేరకుండా ఉంటాయని, తద్వారా జ్వరాల బారిన పడకుండా ఉండే అవకాశం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. రాజీవ్‌గాంధీ కాలనీలో సిటీ కోఆర్డినేటర్ శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో స్థానిక ఉపాధ్యాయుల చంద్రశేఖర్ పాల్గొని బాల్య వివాహాలు గురించి వేస్ట్ పిక్కర్లకు అవగాహన కల్పించారు.

యువతను డ్రగ్స్ బారినుంచి కాపాడే అవకాశం తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు, మిత్రులకు ఉంటుందని, అందుకు కొంత నైపుణ్యం ఉండాలనే అవగాహన కల్పించాలని, పిల్లల ప్రవర్తనలో వచ్చిన మార్పులు గమనించి చెడు మార్గాలు, చెడు వ్యక్తులతో సావాసం చేస్తున్నట్లు గమనించినప్పుడు వారు దురలవాట్లకు లోనవుతున్నారని గ్రహించి స్వచ్ఛంద సంస్థలకుగానీ, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సంబంధి ప్రాంతాలలో అవగాహనా




కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ద్వారా పిల్లలను రక్షించుకోవచ్చని ప్రకాశం జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అభిప్రాయపడ్డారు.

ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలులో సిటీ కోఆర్డినేటర్ జి. కోటేశ్వరరావు ఆధ్వర్యంలో బాల కార్మికుల వ్యవస్థ గురించి సమావేశం ఏర్పాటుచేయగా, దత్తాత్రేయ కాలనీ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనగా ఏఎన్ఎం, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

గుంటూరు జిల్లా ప్రతిపాడులో ఏరియా కోఆర్డినేటర్ కె. నిర్మల ఆధ్వర్యంలో ఆరోగ్యం-పరిశుభ్రతపై సమావేశం ఏర్పాటు చేయగా డా॥ఘంటసాల ముఖ్య అతిథిగా పాల్గొనగా డిబిఆర్‌సి ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఇండియన్ లేబర్‌లైన్ ప్రతినిధి సురేష్ పాల్గొన్నారు. డా॥ ఘంటసాల మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, తద్వారా సీజనల్ రోగాలను నివారించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ జామి రమాదేవి, సిటీ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, పరిశుభ్రతపై సమావేశం నిర్వహించగా ఆర్.ఆర్.పేట, వైఎస్సార్ కాలనీ తదితర ప్రాంతాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ కోఆర్డినేటర్ వెంకట్రావు పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లా దర్శి మండలంలో వేస్ట్ పిక్కర్లకు మరియు సంచర జాతుల వారికి మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డిబిఆర్‌సి ఏరియా కోర్డినేటర్ గుంటూరి నాగమణి మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని, ప్రతి ఒక్కరూ ఈ విషయాలపట్ల అవగాహన కలిగివుండాలనే లక్ష్యంతో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు.

**ఈ కార్యక్రమానికి స్థానిక సచివాలయ సిబ్బంది, ప్రజల స్వచ్ఛంధంగా**

### వివిధ జిల్లాల్లో నిర్వహించిన కార్యక్రమాల వివరాల పట్టిక

| వ. సంఖ్య | జిల్లా పేరు | మండలాల సంఖ్య | నిర్వహించిన కార్యక్రమాల సంఖ్య | కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ అధికారులు | కార్యక్రమాల్లో పాల్గొన్న వారి సంఖ్య |
|---|---|---|---|---|---|
| 1 | ప్రకాశం | 4 | 4 | 5 | 107 |
| 2 | పల్నాడు | 4 | 5 | 7 | 120 |
| 3 | గుంటూరు | 5 | 8 | 6 | 140 |
| 4 | ఏలూరు | 5 | 5 | 7 | 150 |
| 5 | బాపట్ల | 5 | 5 | 16 | 120 |
| 6 | ఎన్టీఆర్ | 5 | 7 | 10 | 200 |
| మొత్తం | **6** | **28** | **34** | **41** | **837** |

పాల్గొన్నారు. ఒంగోలు సిటీ కోఆర్డినేటర్ జి. కోటేశ్వరరావు ఆధ్వర్యంలో దత్తాత్రేయ కాలనీలో వేస్ట్ పిక్కర్లకు మరియు పిల్లలకు బాల కార్మిక వ్యవస్థపై అవగాహనా కార్యక్రమం నిర్వహించగా సచివాలయ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు. ముండ్లమూరులో ఏరియా కోఆర్డినేటర్ జి. వెంకట్రావు మరియు ప్రకాశం, బాపట్ల జిల్లాల రీనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ మరియు వివాహాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించగా స్థానిక ప్రజలు స్వచ్ఛంధంగా 150 మంది పాల్గొన్నారు. ■

## బాలల విజ్ఞాన కేంద్రాల టీచర్లకు పేపర్ కళాకృతులపై శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న టీచర్లు మరియు ఏరియా కోఆర్డినేటర్లు



# వేస్ట్ పిక్కర్ల సాధికారత కొరకై డిబిఆర్‌సి కృషి

- వేస్ట్ పిక్కర్లు, సంచార జాతుల సమస్యల పరిష్కారానికి కృషి
- వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ముఖాముఖి
- గుర్తింపు కార్డులతో పాటు ఇతర సమస్యల పరిష్కారం




గుంటూరు




బాపట్ల

**వేస్ట్‌పిక్కర్లు,** సంచార జాతుల సాధికారత కోసం గడిచిన అయిదేళ్ళుగా నిర్విరామంగా కృషి చేస్తున్న దళిత బహుజన రిసోర్స్ సెంటర్ వారికి విస్తృత ప్రాతిపదికపై ఎక్కువ మందికి ప్రయోజనం కలిగేలా వివిధ శాఖల అధికారులతో ముఖాముఖి నిర్వహించింది. ఈ ముఖాముఖి కార్యక్రమం ద్వారా వారి సమస్యలను మరింత నిశితంగా అధికారుల దృష్టికి తీసుకెళ్ళడంతో పాటు అనేక అనుమానాల నివృత్తి, సమస్యలకు పరిష్కారం కనుగొనే ప్రయత్నం చేసింది. ప్రత్యేకించి కనీస గుర్తింపు కార్డులు కూడా లేని వేస్ట్ పిక్కర్లు, సంచార జాతుల కుటుంబాలకు ఆధార్ కార్డులు, ఇతర గుర్తింపు కార్డులు, ఇళ్ళు, ఇళ్ళ స్థలాల మంజూరు, జీవనోపాధుల కల్పనకు అధికారులతో ముఖాముఖి ఎంతో తోడ్పడింది. ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, ఆయా ప్రాంతాల్లో పనిచేస్తున్న డిబిఆర్‌సి ప్రతినిధులు పాల్గొన్నారు. ■



ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు. - డా॥ బి. ఆర్. అంబేద్కర్



నరసరావుపేట




గుంటూరు

డిబిఆర్‌సి కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో తమ సమస్యలను ప్రభుత్వ అధికారులకు తెలియజేస్తున్న వేస్ట్‌పిక్కర్ల ప్రతినిధి



చీరాల

SWACHHATA HI SEVA 2024
17th September - 2nd October 2024
Swabhav Swachhata – Sanskaar Swachhata

# స్వచ్ఛతా హీ సేవా

- స్వచ్ఛతాహీ సేవలో డిబిఆర్‌సికి భాగస్వామ్యం
- వివిధ జిల్లాల్లోని విశ్వవిద్యాలయాల్లో కార్యక్రమం నిర్వహణ

'స్వచ్ఛతాహీ సేవ' కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్‌సి) భాగమైంది. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛభారత్ మిషన్ ప్రారంభించి పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో డిబిఆర్‌సి వివిధ జిల్లాలలో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించింది.

ఈ కార్యక్రమాలను ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, విశాఖపట్నం జిల్లాల్లోని 26 మండలాల్లో పాఠశాలలు, కాలేజీల్లోని విద్యార్థినీ, విద్యార్థులతో మరియు పౌరసమాజ ప్రతినిధులతో స్వచ్ఛతాహీ కార్యక్రమాన్ని నిర్వహించగా 7301 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు, గ్రామ, పట్టణ, స్థానిక ప్రజలు, మరియు డిబిఆర్‌సి ప్రతినిధులు పాల్గొన్నారు. ■


ప్రత్తిపాడు


విజయవాడ


నర్సరావుపేట



గుంటూరు



దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

# విజయవాడ వరద బాధితులకు అండగా డిబిఆర్‌సి

◆ ముంపు ప్రాంతాల్లో దేవకుమార్ పర్యటన ◆ నిత్యావసర వస్తువుల పంపిణీ

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్‌సి) వరద బాధితులకు అండగా నిలిచింది. ఆగస్టు నెలలో కనివినీ ఎరుగని వరద ఉధృతి విజయవాడ అతలాకుతలమైంది. అనేకమంది నిరాశ్రయులయ్యారు. తినటానికి తిండి లేక, సర్వం కోల్పోయిన పేదలకు డిబిఆర్‌సి అండగా నిలిచింది. వరద ముంపులో చిక్కుకుపోయిన వారిని ప్రయివేటు బోటులను ఏర్పాటు చేయడం ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించింది. ఆ తరువాత కొందరు దాతల సహకారంతో వారికి అవసరమైన ఆహార పదార్థాలు, నిత్యావసర వస్తువులు, వస్త్రాలను కొనుగోలు చేసి పంపిణీ చేసింది. డిబిఆర్‌సి సీఈవో అల్లడి దేవకుమార్ స్వయంగా వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించి బాధితులతో మాట్లాడి భరోసా ఇచ్చారు. వారి యోగక్షేమాలు తెలుసుకొని ధైర్యం చెప్పారు. డిబిఆర్‌సి ప్రతినిధులు వరద బాధితుల సహాయ కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొని సేవలందించారు. ▪






విజయవాడ వరద బాధితులకు అండగా డిబిఆర్‌సి ప్రతినిధులు



డిబిఆర్‌సి ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా, కొల్లూరు మండలం, జువ్వలపాలెం గ్రామంలో నిర్వహించిన వరద బాధితుల సహాయ కార్యక్రమంలో పాల్గొన్న వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు



విజయవాడ లోని వైఎస్సార్ కాలనీ వరద బాధితుల దగ్గరకు పడవ సహాయంతో వెళ్ళి అవసరమైన అత్యవసర వస్తువులను అందజేస్తున్న డిబిఆర్‌సి బృందం



బాపట్ల జిల్లా, కొల్లూరు మండలం, రావిలంక గ్రామ వరద బాధితులకు నిత్యావసర వస్తువులను అందజేసిన అనంతరం వారి సమస్యలను తెలుసుకుంటున్న డిబిఆర్‌సి బృందం



భారీ వర్షాల కారణంగా గుంటూరు వెనిగండ్లలో జీవనోపాధిని కోల్పోయిన వేస్ట్ పిక్కర్లకు నిత్యావసర వస్తువులను అందజేసిన డిబిఆర్‌సి బృందం

# గోదావరి వరద బాధితులకు ఆర్థిక సహాయం









**గోదావరి వరదల కారణంగా ముంపునకు గురైన నదీ పరీవాహక ప్రాంతమైన ఏలూరు జిల్లా వేలూరుపాడు మండలంలోని దళిత గిరిజన బాధితులకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్సి) అండగా నిలిచింది.**

జల దిగ్భంధంలో చిక్కుకున్న ఏలూరుపాడులోని రుద్రంకోటలతో పాటుపరిసర ప్రాంతాల గ్రామాలను సందర్శించింది. పంటలనూ, ఇళ్ళను కోల్పోయి నిరాశ్రయులైన 400 కుటుంబాలను గుర్తించి ఒక్కొక్క కుటుంబానికి రూ. 4 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించింది. వరద అనంతరం ఏలూరుపాడు పరిసర ప్రాంతాల్లో పనిచేస్తున్న అలర్ట్ స్వచ్ఛంధ సంస్థ, ఆదివాసీ మహాసభ సహకారంతో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రతినిధులు రుద్రం కోట, కొయిద, కమ్మారిగూడెం గ్రామాల్లోని దళిత ఆదివాసీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకోవడం జరిగింది. అక్కడ ఒక్కొక్క కుటుంబానికి రూ. 4000/- చొప్పున ఆర్థిక సహాయం అందించింది. ఈ వరద బాధితుల సహాయ కార్యక్రమం డిబిఆర్సి డిప్యూటి డైరక్టర్ ప్రోగ్రామ్స్ సి.హెచ్. అనిల్‌కుమార్ పర్యవేక్షణలో, డా.బి. రమణమూర్తి, వి.ఎస్.వి. బాస్కర్, ఏలూరు జిల్లా కోఆర్డినేటర్ సింగవరపు జ్యోతి, ఎలర్ట్ ప్రతినిధి యాకోబు, దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ సభ్యులు రమేష్, డిబి ఆర్సి కోఆర్డినేటర్లు గోసాల ఝాన్సీ, బి. సురేష్ తదితరులు నిర్వహించారు. ■




బ్యాంకు ఎకౌంట్‌లలో రూ. 4000లు జమ అయినట్లు సెల్‌ఫోన్‌లో వచ్చిన మెస్సేజ్‌ను చూపుతున్న స్థానిక మహిళలు



వినయం, శీలం లేని విద్యావంతుడు మృగం కంటే ప్రమాదకరం. - డా॥ బి. ఆర్. అంబేద్కర్



వరద కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను తెలుసుకొంటున్న డిబిఆర్‌సి ప్రతినిధుల బృందం




ఆర్థిక సహాయాన్ని అందుకున్న ప్రజలు తమ ఆనందాన్ని పంచుకుంటున్న దృశ్యం



నీరు, పారిశుధ్యము, పరిశుభ్రత మరియు జండర్ ఆధారికత హింస తదితర అంశాలపై నిర్వహించిన అవగాహనా సదస్సులో పాల్గొన్న స్థానిక మహిళలు




ఎస్సీ, ఎస్టీ రైతులు, అధికారుల ముఖాముఖి సదస్సులో ప్రసంగిస్తున్న శ్రీ ఎస్. శ్రీధర్ రెడ్డి, మండల వ్యవసాయాధికారి, సత్తెనపల్లి

# ఎస్సీ, ఎస్టీ కౌలు రైతులకు అవగాహన.. అధికారులతో ముఖాముఖి

ఎస్సీ, ఎస్టీలు రైతులు, కౌలు రైతులకు తాము పండించే పంటలపై అవగాహన కలిగించేందుకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్సి) వ్యవసాయాధికారులతో వివిధ జిల్లాల్లో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించింది. ముఖాముఖిలో రైతులు వ్యవసాయాధికారులతో నేరుగా మాట్లాడి పంటలకు సంబంధించి వివిధ విషయాలపై తమకున్న అనుమానాలను నివృత్తి చేసుకున్నారు. సేద్య విధానాలు, సస్య రక్షణ, దిగుబడి, మార్కెటింగ్, ధరలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ముఖాముఖిలో పాల్గొన్న వ్యవసాయాధికారులు సొంత భూమి కలిగిన ఎస్సీ, ఎస్టీ రైతులతో పాటు కౌలు రైతులకు



వారు పండించే పంటలకు సంబంధించి అనేక విషయాలపై అవగాహన కల్పించారు. ఏలూరు, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో స్థానిక డిబిఆర్సి ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ■






జీవితంలో విలువలు నేర్పించేదే నిజమైన విద్య. - డా॥ బి. ఆర్. అంబేద్కర్




సమావేశంలో ప్రసంగిస్తున్న శ్రీ సి.హెచ్. వరప్రసాద్‌రావు, సైంటిస్ట్, ప్రిన్సిపల్ సెక్రటరి, కృషి విజ్ఞాన కేంద్రం, దర్శి




సమావేశంలో ప్రసంగిస్తున్న వ్యవసాయ శాఖ జాయింట్ డైరక్టర్ శ్రీ ఎస్.కె. హబీబ్ భాషా, ఏలూరు

**జిల్లాల వారీగా జరిగిన సమావేశాల్లో పాల్గొన్న రైతులు, అధికారుల వివరాలు**

| క్రమ సంఖ్య | జిల్లా పేరు | మండలాల సంఖ్య | పాల్గొన్న అధికారుల సంఖ్య | పాల్గొన్న రైతులు | |
|---|---|---|---|---|---|
| | | | | మహిళలు | పురుషులు |
| 1 | గుంటూరు | 6 | 5 | 12 | 36 |
| 2 | పల్నాడు | 5 | 7 | 22 | 34 |
| 3 | ఏలూరు | 6 | 5 | 18 | 29 |
| 4 | ప్రకాశం | 5 | 4 | 20 | 25 |
| 5 | బాపట్ల | 3 | 4 | 15 | 20 |
| మొత్తం | | 25 | 25 | 87 | 144 |




# స్త్రీ పురుష సమానత్వంపై అవగాహన... వివిధ జిల్లాల్లో సదస్సులు

భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రాతిపదికగా సమాజంలో స్త్రీ పురుష సమానత్వం అవగాహన కల్పించేందుకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ అన్ని జిల్లా కేంద్రాల్లో సదస్సులు నిర్వహించింది. స్త్రీ, పురుషులకు అన్ని రంగాల్లో సమానత్వం ఉండాలని, తారతమ్యాలకు అవకాశం లేని పరస్పర గౌరవాన్ని నిరంతరం కాపాడుకోవాలని కాంక్షిస్తూ ప్రకాశం, బాపట్ల, గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్ జిల్లాల్లో నిర్వహించిన సదస్సులలో డిబిఆర్‌సితో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ▪




దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి. - డా॥ బి. ఆర్. అంబేద్కర్




సమావేశంలో ప్రసంగిస్తున్న డిబిఆర్‌సి ట్రైనింగ్ కోఆర్డినేటర్ శ్రీమతి ఎమ్. హేమలత, బాపట్ల



**రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో జరిగిన సదస్సు వివరాలు**

| క్రమ సంఖ్య | జిల్లా పేరు | పాల్గొన్న సభ్యుల సంఖ్య | మండలాల సంఖ్య | పాల్గొన్న శాఖలు / సంస్థలు | |
|---|---|---|---|---|---|
| | | | | ప్రభుత్వ | ప్రభుత్వేతర |
| 1 | ఏలూరు | 55 | 6 | 1. డిఆర్‌డిఎ<br>2. ఐ.సి.డి.ఎస్<br>3. మహిళా & శిశు సంక్షేమం<br>4. మెప్మా | 1. సఖి<br>2. రూరల్ డెవలప్‌మెంట్ అండ్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (RUDSET)<br>3. జనశిక్షణ సంస్థ |
| 2 | గుంటూరు | 49 | 7 | | |
| 3 | పల్నాడు | 62 | 6 | | |
| 4 | ప్రకాశం | 45 | 5 | | |
| 5 | బాపట్ల | 42 | 4 | | |




రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసీలు, డిబిఆర్‌సి బృందం



### డిబిఆర్‌సి ఆధ్వర్యంలో..

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవాలు

రాష్ట్రం లోని అనేక ప్రాంతాల్లో ఆదివాసీ దినోత్సవాన్ని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్‌సి) ఘనంగా నిర్వహించింది. ఐక్యరాజ్యసమితి (యుఎన్‌ఓ) పిలుపు మేరకు ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో డిబిఆర్‌సి భాగస్వామ్యమై అంగరంగ వైభవంగా నిర్వహించిన ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో డిబిఆర్‌సి భాగస్వామ్యమై అంగరంగ వైభవంగా నిర్వహించింది. విశాఖపట్నం, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో ఆదివాసీ దినోత్సవాలను నిర్వహించిన డిబిఆర్‌సి విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సదస్సు నిర్వహణలో భాగస్వామ్యమై ప్రముఖపాత్ర పోషించింది. ఈ సదస్సులో డిబిఆర్‌సి ప్రతినిధులతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ■






జీవించేందుకే మనిషి తినాలి. సమాజ సంక్షేమానికై జీవించాలి. - డా॥ బి. ఆర్. అంబేద్కర్




**గుంటూరు జిల్లాలో** అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొన్న డిబిఆర్‌సిచే నిర్వహించబడుతున్న బాలల విజ్ఞాన కేంద్రాల విద్యార్థులు మరియు డిబిఆర్‌సి బృందం



**ఏలూరు జిల్లాలో** నిర్వహించిన అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్.ఇ.ఓ. శ్రీ రంగయ్య, వేదికపై డిబిఆర్‌సి ప్రతినిధులు



**పల్నాడు జిల్లాలో** నిర్వహించిన అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న డిబిఆర్‌సి రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, వేదికపై జిల్లా కలెక్టర్ మరియు ఇతర ప్రభుత్వ అధికారులు




**ప్రకాశం జిల్లా, గిరిజన భవన్‌లో** నిర్వహించిన అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డిబిఆర్‌సి రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, సిటి కోఆర్డినేటర్ జి. కోటేశ్వరరావు, స్థానిక ప్రజలు




**డిబిఆర్‌సి కేంద్ర కార్యాలయంలో** ఆదివాసీ వేడుకలో పాల్గొన్న సిబ్బంది

# వేస్ట్ పిక్కర్లకు, సంచార జాతుల వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధికి డిబిఆర్‌సి తోడ్పాటు

**వేస్ట్ పిక్కర్లు, సంచార జాతుల వారు** నేటికీ దేశ పౌరులగా కూడా గుర్తింపు పొందలేకపోతున్నారు. వారికి కనీసం గుర్తింపు కార్డులు కూడా లేవు. వీరి కుటుంబాల్లోని పిల్లల పరిస్థితి ఇంకా అధ్వానంగా ఉంది. వారు చేస్తున్న వేస్ట్‌పిక్కింగ్, వెంట్రుకలు అమ్మడం, కొనడం మొదలైన పనుల వల్ల వారికి సమాజంలో కనీస గుర్తింపు, గౌరవం అందడం లేదు. వారు సభ్య సమాజంలో అందరిలాగే రాజ్యాంగం కల్పించిన హక్కులు అందాలని, అందరిలాగే మనుషులుగా గుర్తింపు పొందాలనే లక్ష్యంతో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ పనిచేస్తోంది.


విశాఖపట్నం


ఏలూరు

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్** ఆధ్వర్యంలో వేస్ట్ పిక్కర్లకు, సంచార జాతుల వారికి వారు చేస్తున్న గుర్తింపు లేని పనులు విడిచి సమాజంలో గౌరవంగా బ్రతకాలనే లక్ష్యంతో ప్రత్యామ్నాయ జీవన పద్ధతుల గురించి అన్ని జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో మహిళలు వారికి ఆసక్తి ఉన్న చిరు వ్యాపారాలకు సంబంధించి తోడ్పాటు అందించగా వారు ప్రస్తుతం సమాజంలో కొత్త ప్రయాణం మొదలు పెట్టారు. వారి వ్యాపారానికి అవసరమైన వస్తు సామాగ్రిని సుమారు రూ.20000/-ల ఖరీదు చేసే వాటిని ప్రకాశం, గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్ మరియు ఏలూరు జిల్లాల్లో మొత్తం 25 మందికి వస్తువులను డిబిఆర్‌సి ఉచితంగా అందించింది. ▪


ప్రకాశం



దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి. - డా॥ బి. ఆర్. అంబేద్కర్




ఉన్నత విద్యను అభ్యసించేందుకు ప్రోత్సహకరంగా గ్రామీణ పేద
దళిత విద్యార్థినికి ల్యాప్‌టాప్‌ను బహూకరిస్తున్న డిబిఆర్‌సి అధ్యక్షులు జాలాది చిత్తరంజన్




డిబిఆర్‌సి సావనీర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం




నూతన భవన ప్రారంభోత్సవ సభలో మాట్లడుతున్న
డిబిఆర్‌సి డైరక్టర్ అల్లడి దేవకుమార్




దళిత స్త్రీ శక్తి రాష్ట్ర కన్వీనర్ శ్రీమతి గడ్డం ఝాన్సీని
జ్ఞాపికతో సత్కరిస్తున్న డిబిఆర్‌సి ప్రతినిధులు

DBRC
Dalit Bahujan Resource Centre

# దళిత బహుజన రిసోర్స్ సెంటర్

నెక్స్ట్‌జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ వెనుక ప్రక్క, హోసన్న మినిస్ట్రీస్ దగ్గర, గోరంట్ల, అమరావతి రోడ్,
గుంటూరు-522 034. ఫోన్: 0863-2254271 | ఇ-మెయిల్: apdbrc@gmail.com